జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :166 పేజీలు 8 వెల : 5 మార్చి 01 శనివారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# రూ.3.22 లక్షల కోట్లతో

# ఏపీ వార్షిక బడ్జెట్

- రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు
- మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు
- రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు
- ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా
- నైపుణ్యాభివృద్ధి శిక్షణశాఖకు రూ.1,228 కోట్లు
- పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు
- ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు
- ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు
- ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు
- బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమానికి రూ..4,332 కోట్లు
- వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు
- పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు
- గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు
- జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు
- ముంబై, హైదరాబాద్‌లకు దీటుగా అమరావతి
- గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం
- అదో డ్రాపవుట్ ప్రభుత్వం అంటూ ఎద్దేవా
- తొలిసారిగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల

అమరావతి,ఫిబ్రవరి28(ఆర్ఎన్ఎ): రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి గా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు,పోలవరం ప్రాజెక్టు కోసం రూ.6,705 కోట్లు కేటాయించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి పయ్యావుల మాట్లాడుతూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించిందన్నారు. సవాళ్లను ఎదుర్కోవడంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధాని ని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని చెప్పారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు. తన ప్రసంగంలో మొదట గత పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని వివరించిన మంత్రి పయ్యావుల కేశవ్ ,ఆ తరువాత రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలను వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల రాష్ట్రం ఏ మేరకు నష్టపోయిందో, అభివృద్ధిలో ఎలా తిరోగమనం చెందిందో తెలిపారు. ఇదిలా ఉండగా.. తన బడ్జెట్‌ప్రసంగంలో డ్రాప్ అవుట్స్ కాన్సెప్ట్‌తో ఆకట్టుకున్నారు మంత్రి. గత ప్రభుత్వంలో స్కూళ్లల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్సే కాదు.. చాలా రంగాల్లో డ్రాప్ అవుట్స్ జరిగాయన్నారు. పరిశ్రమలు డ్రాప్ అవుట్ అయ్యాయని.. రాష్ట్రం నుంచి ఉద్యోగాలు డ్రాప్ అవుటయ్యాయని... పేదలకు ఉపాధి డ్రాప్ అవుట్ అయిందని వెల్లడించారు. గత ప్రభుత్వ పాలకులు ఇప్పుడు ఓటమితో.. సభకు రాకుండా.. అసెంబ్లీ నుంచి కూడా డ్రాప్ అవుట్ అయ్యారని సెటైర్ విసిరారు. వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలు ప్రజా జీవితం నుంచి శాశత్వంగా డ్రాప్ అవుట్ అయ్యే రోజులు అతి త్వరలోనే ఉన్నాయంటూ పయ్యావుల కేశవ్ ఛలోక్తులు విసిరారు. అలాగే బడ్జెట్ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పేర్లను మంత్రి ప్రస్తావించారు. ఆయా సందర్భాల్లో వారు మాట్లాడిన కామెంట్లను.. తీసుకుంటున్న చర్యలను ప్రసంగంలో తెలిపారు. చెత్త పన్నుపై అయ్యన్న కామెంట్లు గుర్తు చేయడంతో అప్పటి అయ్యన్న కామెంట్లను సభ్యులు చర్చించుకున్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రతిపక్షంలో ఉండగా చెత్త పన్ను వేసిన గత పాలకులపై చేసిన కామెంట్లు సంచలనం సృష్టించాయని మంత్రి తెలిపారు. అప్పులనే కాదు.. చెత్తను వారసత్వంగా ఇచ్చింది గత ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. చెత్త పన్ను వేయడమే కాకుండా.. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఎత్తకుండానే వైసీపీ ప్రభుత్వం వెళ్లిపోయిందంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు.అలాగే స్వర్గీయ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ. 2కే కిలో బియ్యం పథకం గురించి కూడా పయ్యావుల బడ్జెట్‌లో ప్రస్తావించారు. కాలే కడుపునకు పట్టెడన్నం పెట్టేందుకు ఎన్టీఆర్ రూ. 2కే కిలో బియ్యం పథకం ప్రారంభిం చారని గుర్తుచేశారు. ఆ సంక్షేమ పథకమే జాతీయ స్థాయిలో చట్టంగా మారిందని... అదే ఆహార భద్రత చట్టమని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ఇకపోతే బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా ఉన్నాయి. నైపుణ్యాభివృద్ధి శిక్షణశాఖకు రూ.1,228 కోట్లు, పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు,ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు,ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు, బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు, అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు, గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు, జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు,ఇంధనశాఖకు రూ.13,600 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.8,785 కోట్లు,యువజన, పర్యటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు, గృహ మంత్రిత్వ శాఖకు రూ.8,570 కోట్లు, తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు, మద్యం, మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు, జల్ జీవన్ మిషన్ కోసం రూ.2,800 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.27,518 కోట్లు,ఆర్టీజీఎస్ కోసం రూ.101 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు, స్వచ్ఛాంధ్ర కోసం రూ.820 కోట్లు,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.3,486 కోట్లు, ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు కేటాయింపులు చేశారు.



2లో..

## సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు

ఇతర హామీలకు ఎగగనామం

బడజ్జె తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల



2లో..

## పోసానికి 14 రోజుల రిమాండ్

రాజంపేట సబ్‌జైలుకు తరలింపు

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



## ప్రజల్లోకి బడ్జెట్‌ను తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే

### చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

అమరావతి: సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌కు రూపకల్పన చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామన్నారు. దీనిని ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలన్నారు.

మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని.. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు.కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందించామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారన్నారు. ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని చెప్పారు. ఆర్థిక కష్టాలు ఉన్నా జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నామని వ్యాఖ్యానించారు. పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కేడర్‌కు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ భేటీకి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి రావాలనే పట్టుదలతో ఈ రోజు నుంచే కష్టపడి పని చేయాలని కేడర్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. నాయకుల పని తీరుపై తాను ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పిస్తున్నానని చెప్పారు. తాను త్వరలో నేతలు, కార్యకర్తలను పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడుతానని అన్నారు. కేడర్ పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీని అలా వదిలేస్తే అందరం మునుగుతామని హెచ్చరించారు. అందుకనే పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులపై దృష్టి పెట్టాలని చెప్పారు. అందరినీ కలుపుకొని వెళ్తేనే ముందుకెళ్లగలుగుతామని అన్నారు. దెబ్బతిన్న రోడ్లను రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల గురించి కూడా దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు.



# బడ్జెలో ఏ రంగానికి న్యాయం జరగలేదు

సూపర్ సిక్స్‌కు కేటాయింపులు ఏవీ

బడ్జెట్ అంతా ఆత్మస్తుతి, పరనిందలా ఉంది

బడ్జెట్ కేటాయింపులపై బొత్స తదితరుల పెదవివిరుపు

**అమరావతి:** బడ్జెలో ఏ రంగానికి న్యాయం జరగలేదని.. అంతా అరకొరకగానే నిధులు కేటాయించారని పై వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై వైసీపీ ఎమ్మెల్సీ ఘాటుగా స్పందించారు.సూపర్ సిక్స్‌కు కేటాయింపులు లేవన్నారు. బడ్జెట్ తీవ్ర నిరాశకు గురిచేసిందంటూ బొత్స సత్యనారాయణ స్పందిస్తూ.. బడ్జెట్ అంతా ఆత్మస్తుతి, పరనిందలా ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వాన్ని

మిగతా 2లో

# బడ్జెట్‌లో ఏ రంగానికి న్యాయం జరగలేదు

తిట్టడం .. ముఖ్యమంత్రిని ఆయన కుమారుడిని పొగుడుకోవడమే కనిపించిందన్నారు. ఈ తరహా సాంప్రదాయం కొనసాగించడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై అరకొరగా కేటాయింపులు చేశారని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలను వంచించిందని, మోసం చేసిందన్నారు. 18-50 ఏళ్ల మహిళలకు నెలకు 1500 ఇస్తామన్నారని ..ఇందులో ఆ మాటే లేదన్నారు. అలాగే నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకానికి సరిపడా నిధులు కేటాయించలేదన్నారు. 81 లక్షల మంది విద్యార్థులు ఉండగా... రూ.12 వేల కోట్లు కావాల్సి వస్తే కేవలం రూ.9400 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. అలాగే 52 లక్షల మంది రైతులకు రైతుభరోసా రూ.20 వేలు ఇచ్చేందుకు రూ.12 వేల కోట్లు కావాల్సి ఉండగా అరకొరగా కేటాయించా రన్నారు. ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం అన్నారని.. కానీ ఆ ఊసే లేదని అన్నారు. గత ప్రభుత్వంలో 3 వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధి పెడితే... ఈ బడ్జెట్‌లో రూ.300 కోట్లే పెట్టారన్నారు. జబ్బలు చరచుకోవడం కాదని... ఆచరణలో చూపిస్తామన్నారని...చూపించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు న్యాయం జరిగే బ్జడెట్ కాదన్నారు. సామాన్య ప్రజలకు , నిరుద్యోగులకు న్యాయం జరగదన్నారు. బడ్జెట్‌తో ఏ వర్గానికీ న్యాయం జరగదని బొత్స సత్యనారాయణ విమర్శించారు.

బడ్జెట్‌లో అంకెలే తప్ప అభివృద్ధి లేదని వైసీపీ ఎమ్మెల్సీ కుంబా రవిబాబు అన్నారు. వెనుకబడిన వర్గాలకు కేటాయింపులు లేవన్నారు. ఉత్పాదక రంగానికి పూర్తిగా కేటాయింపులు లేవని తెలిపారు. సూపర్ సిక్స్‌కు కేటాయింపులు లేవని.. నిరుద్యోగులకు 3 వేలు ఇస్తామని చెప్పారని.. ఆ ప్రస్తావన ఎక్కడా లేదని ఎమ్మెల్సీ వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ తీవ్ర నిరాశకు గురి చేసిందని మరో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. ప్రజలను నిట్టనిలువునా మోసం చేశారని మండిపడ్డారు. రైతులు, మహిళలు, ఉద్యోగులు, నిరుద్యోగులను మోసం చేశారన్నారు. మహాశక్తి పథకానికి నిధుల కేటాయింపుల ప్రస్తావన లేదని అన్నారు. నిరుద్యోగులను

నిట్టనిలువునా మోసం చేశారని విమర్శించారు. తల్లికి వందనంకు కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఉచిత గ్యాస్ పథకాన్ని రూ. 90 లక్షలకే కుదించారన్నారు. ధరల స్థిరీకరణ నిధి 5 వేల కోట్లు కావాల్సి ఉండగా.. రూ.300 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. ఏరు దాటాక తెప్ప తగలేశారంటూ వరుదు కళ్యాణి దుయ్యబట్టారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖర్ అన్నారు. ఉద్యోగులకు ఐఆర్, పీఆర్సీ గురించి ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగ భృతి మాటే లేదన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు రూపాయి కూడా చెల్లించలేదని... వీటికి నిధులు కేటాయించలేదని అన్నారు. 79 వేల కోట్లు మాత్రమే జగన్ హయాంలో అప్పులు చేశారని చెప్పారని.. ఈ ఆర్థిక సంవత్సరంలో 1.4. లక్షల కోట్లు అప్పులు చేస్తామని చెప్పారన్నారు. 3 న వీసీలను బెదిరించారించిన ఆధారాలు ఇస్తామని తెలిపారు. వీసీలను బెదిరించిన వ్యవహారంపై జ్యుడిషియరీ విచారణ జరపాలని కోరతామని చంద్రశేఖర్ వెల్లడించారు. బడ్జెట్‌లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు ప్రయోజనం చేకూర్చేలా లేదని వైసీపీ ఎమ్మెల్సీ బొమ్మ ఇజ్రాయిల్ అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప మరోటి లేదన్నారు. ఏడాదిలోనే 1.19 లక్షల కోట్ల అప్పులు చేశారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇస్తామన్నారని.. కానీ దానికి బ్జటెట్‌లో కేటాయింపులు లేవన్నారు. బ్జడెట్ అంకెల గారడి తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని బొమ్మి ఇజ్రాయిల్ విమర్శలు గుప్పించారు.

# సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు

**విజయవాడ:** కూటమి ప్రభుత్వం తొలి బ్జడెట్ సంఖ్య ఘనం - కేటాయింపులు శూన్యమంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు గుప్పించారు. అంతా అంకెల గారడి అని - అభూత కల్పనగా చెప్పుకొచ్చారు. దశ - దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది అంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల అని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారంటూ మండిపడ్డారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కాదని.. ముంచే ప్రభుత్వం అని తొలి బ్జడెట్‌తనే నిరూపితం అయ్యిందని తెలిపారు. సూపర్ సిక్స్ - సూపర్ ఎ÷-లాప్ అంటూ దుయ్యబట్టారు. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే అని అన్నారు. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే.. కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయమన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే ..ము ష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే అని అన్నారు. తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారని. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. అంటే దాదాపు రూ.3 వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా అని ప్రశ్నించారు. దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లుఅని తెలిపారు. బ్జడెట్‌లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు అని.. అంటే కోటిన్నర లబ్దిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా అని నిలదీవారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. రూ.3 లక్షల కోట్ల బ్జడెట్‌లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదన్నారు. నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారన్నారు. కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారని కామెంట్స్ చేశారు.

రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదని... జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బ్జడెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి , ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారన్నారు. ఈ బ్జడెట్‌లో విజన్ లేదని.. విజ్డం లేదని.. కేవలం ఇంద్రజాలమే అని అన్నారు. మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమే అంటూ షర్మిల వ్యాఖ్యలు చేశారు.

# పోసానికి 14 రోజుల రిమాండ్

**రైల్వే కోడూరు:** వైకాపా నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళికి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. గురువారం రాత్రి 9.30 గంటల నుంచి శుక్రవారం ఉదయం 5 గంటల వరకు ఇరుపక్షాల మధ్య సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. పోసాని తరఫున పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీఎన్‌ఎస్ చట్టం ప్రకారం పోసానికి 41ఏ నోటీసులు ఇచ్చి బెయిల్ ఇవ్వాలని పొన్నవోలు కోర్టును కోరారు. అందుకు నిరాకరించిన మెజిస్ట్రేట్ 14 రోజుల వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. మార్చి 12 వరకు పోసాని రిమాండ్‌లో ఉండనున్నారు. పోసానిని రాజంపేట సబ్ జైలుకు తరలించారు. కులాలు, సినీ అభిమానులు, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యవహరించారంటూ కేసు నమోదైంది. ఓబులవారిపల్లి మండలం కొర్లకుంటకు చెందిన జనసేన నాయకుడు జోగినేని మణి ఫిబ్రవరి 24న పోసానిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోసానిపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో 26న పోసానిని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయనను ఓబులవారిప్లలె పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మీరు చూపించిన రికార్డుల్లోని బూతు మాటలన్నీ నావే. నేను తప్పు చేశాను. అలా మాట్లాడి ఉండకూడదు. ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నా. ఇంతకంటే నేను చేసేది, చెప్పేది ఏమీ లేదని పోసాని కృష్ణమురళి అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఎదుట అంగీకరించారు. విచారణలో తొలుత ఏ ప్రశ్న అడిగినా.. 'తెలియదు.. గుర్తులేదు' అంటూ సమాధానాలిచ్చారు. వైకాపా హయాంలో, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోసాని చేసిన అనుచిత వ్యాఖ్యలు, బూతులున్న వీడియోలన్నీ చూపించిన పోలీసులు ఇవి చట్టవిరుద్ధం కాదా? అంటూ ప్రశ్నించగా... ప్రతిదానికీ 'లవ్ యూ రాజా' అంటూ వింతగా జవాబులిచ్చారు. దర్యాప్తు అధికారులు లోతుగా ప్రశ్నించగా.. ఆ మాటలన్నీ తనవేనని, తాను నేరం చేశానని అంగీకరించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌ను ఎందుకు తిట్టాల్సి వచ్చింది? వారి కుటుంబసభ్యుల్ని సైతం ఎవరైనా అనుచితంగా మాట్లాడాలని ప్రోత్సహించారా అని అడగ్గా మౌనం దాల్చారు. ఒక్కోసారి 'అవును రాజా... చెప్పుడు మాటలు విన్నా' అని చెప్పారు. తన వ్యాఖ్యల వ్యవహారం ఇంతవరకు వస్తుందని తెలియక తప్పు చేశానంటూ పోలీసులతో చెప్పారు. పోలీసులు విచారణను వీడియో, ఆడియో రికార్డింగ్ చేశారు. ఈ విచారణ నివేదికను కోర్టులో మెజిస్ట్రేట్‌కు సమర్పించారు.

# మూడు రాష్ట్రాల్లో హిమపాతం

న్యూఢిల్లీ: దేశంలోని మూడు రాష్ట్రాల్లో భారీగా మంచు కురుస్తోంది. జమ్ముకశ్మీర్ , హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ లలో మంచు తీవ్రంగా ఉన్నది. ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. ఎక్కడ చూసినా మంచు దిబ్బలే దర్శనమిస్తున్నాయి. కనుచూపుమేర శ్వేత వర్ణం అలుముకుంది. అక్కడ రోడ్లన్నీ శ్వేతవర్ణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా హిమపాతం పేరుకుపోవడంతో అధికారులు పలు రహదారుల్ని మూసివేశారు. జమ్ముకశ్మీర్‌లో ఎడతెరిపిలేకుండా మంచు కురుస్తోంది. దీంతో చాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. అప్రమత్తమైన అధికారులు జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. దీంతో ఉదంపూర్ వద్ద రహదారిపై భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ అధికారులు రోడ్డుపై పేరుకుపోయిన మంచును తొలగిస్తున్నారు.హిమాచల్ ప్రదేశ్‌లోనూ విపరీతంగా మంచు పడుతోంది. లెహ్, స్పితి సహా పలు ప్రాంతాల్లో నిరంతరంగా మంచు వర్షం కురుస్తోంది. దీంతో ఇళ్లు, వాహనాలు, రోడ్లు, చెట్లపై దట్టంగా మంచు పేరుకుపోయింది. ఇక ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో తాజాగా వర్షం కురిసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో పెనుప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడి బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కు చెందిన సుమారు 57 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఇండియా-చైనా సరిహద్దు ప్రాంతంలోని ఎత్తైన పర్వత ప్రాంతం వద్ద రోడ్డు నిర్మాణం పనిలో కార్మికులు ఉండగా హిమపాతం విరుచుకుపడింది. సమాచారం తెలియగానే పోలీసులు, బీఆర్‌ఓ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మనా గ్రామానికి సమీపంలో మంచు చరియలు విరిగిపడి కార్మికులు చిక్కుకున్నప్పుడు సమాచారం అందిందని, వెంటనే ఐడీబీపీ, బీఆర్‌ఓ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించినట్టు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. ఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులందరూ సురక్షితంగా బయపడాలని లార్డ్ బద్రి విశాల్‌ను ప్రార్థిస్తు÷-న్నట్టు చెప్పారు.



# 'పేదల ముఖాల్లో నవ్వులు చూడాలి.. అప్పుడే మనం పని చేసినట్లు'

**హైదరాబాద్:** పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు.. మా పార్టీలోనే ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉందని కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ అన్నారు. తెలంగాణలో పనిచేసే అవకాశం వచ్చింది.. పీసీసీ చీఫ్, సీఎం, ఇతర నేతలు, కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానన్నారు. పార్టీ పటిష్టతకు, రాజ్యాంగ పరిరక్షణకు అందరం కలిసి పనిచేస్తామన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లఢానికి కృషి చేస్తాననన్నారు. శుక్రవారం లేక్‌వ్యూలో బసలచేసిన ఆమెను సిఎం రేవంత్, మంత్రి పొన్నంలు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవు..ప్రజాస్వామ్యం కాంగ్రెస్ లో ఎక్కువ..పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయి.. అందరి అభిప్రాయాలకు సముచితస్థానం కల్పిస్తూ ముందుకెళ్తామన్నారు. తెలంగాణను సోనియా గాంధీ ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారో..ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఇక కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చాలా సాదా సీదా వ్యక్తి. దిల్ కుష్ తో కార్యాలయ బయట కార్యకర్తలను కలిసి విష్ చేశారు. బొకేలు ఇస్తుంటే నిరాకరించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ బ్రహ్మచారిణి. చాలా సాదా సీదాగా ఉంటారు. అత్యవసర మీటింగులకు, రాహుల్ ఇతర రాష్టాల్లో ఉన్నప్పుడు అత్యవసర పిలుపు వస్తే మినహా ఆమె విమాన ప్రయాణం చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఆమె ఇడ్లీయే ఆమె బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ అని తెలుస్తోంది. కేవలం రెండు జతల బట్టలే వాడుతారని అంటున్నారు. స్వాగతాలు, సన్మానాలు, బొకేలకు చాలా దూరంగా ఉంటారు. శనివారం మౌన వ్రతం పాటిస్తారు. గాంధేయ సిద్దాంతంలో భాగం.

ఆ రోజు ఎవరితో మాట్లాడరని, కేవలం సంజ్ఞలతోనే నడిపిస్తారని అంటున్నారు. కాన్వాయ్ ప్రయాణానికి దూరం సాధారణంగా ఆమె ఆటోలో వెళ్లేందుకు ప్రయార్టీ ఇస్తారు. ఎక్కడైనా రాత్రి బస చేయాల్సి వస్తే సొంత ఖర్చులతో మాజీ ఎంపీ హోదాలో ప్రభుత్వ అతిథి గృహంలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఇవ్వాళ రాత్రి కూడా దిల్ కుశా గెస్ట్ హౌస్ లో ఆమె బస చేయనున్నారు. ఇందుకోసం ఆమె నేరుగా ఆన్ లైన్ లోనే రూ. 50 చెల్లించి ఓ గదిని బుక్ చేసుకున్నారు. గ్రూప్ మీటింగులు తప్ప పర్సనల్ మీటింగ్స్ కు దూరం. సమయ పాలన కచ్చితంగా పాటిస్తారు.

# గత పదేళ్లలో టన్నెల్ ఎందుకు పూర్తి చేయలేదు



**హైదరాబాద్:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను గత ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. 2014 నుండి 2023 వరకు 200 కిలోమీటర్ల టన్నెల్ పనులు చేశాం అని హరీశ్ రావు అంటున్నారు, పదేళ్లలో మిగిలిన 19 కిమీ ఎందుకు తవ్వలేక పోయారన్నారు. హరీశ్ రావు సొల్లు పురాణం మాటలు మస్తు చెప్తాడని ఎద్దేవా చేశారు. అడిగిన దానికి తప్ప.. అన్నిటికి హరీశ్ రావు స్పందిస్తారని విమర్శించారు. ప్రమాదం జరగగానే హరీష్ రావు ఎందుకు రాలేదని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. 'ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కి హరీష్ రావు వంద వాహనాల్లో యుద్దానికి వెళ్లినట్టు వచ్చారు. అడిగిన దానికి తప్ప.. అన్నింటికీ ఆయన స్పందిస్తారు. 2014 నుండి 2023 వరకు 200 కిలోమీటర్ల టన్నెల్ పనులు చేశాం అంటున్నారు, పదేళ్లలో మిగిలిన 19 కిమీ ఎందుకు తవ్వలేకపోయారు. డబ్బులు లేక తవ్వలేదా ఎస్-ఎల్‌బీసీ లేదా.. కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని తవ్వలేదా?. హరీష్ సొల్లు పురాణం మాటలు మస్తు చెప్తాడు. ప్రమాదం జరగగానే హరీష్ ఎందుకు రాలేదు. నేను ఒక్కడినే టన్నెల్ లోపలికి వెళ్ళాను. టన్నెల్‌లోకి వాటర్, బురద వచ్చి ముసుకుని పోయింది. అది తీస్తే మరలా వరద వస్తది కదా. 8 మందిని తీయడానికి 100 మంది లోపలికి పోయారు. బురద, నీళ్లు వస్తున్నప్పుడు మళ్ళీ ప్రమాదం జరిగితే.. ఇంకో ఘటన జరుగుతుంది కదా?. జాగ్రత్తగా చేయాల్సి ఉంటుంది. జాతీయ సంస్థలు అన్నీ వచ్చాయి,

ఆ సంస్థలు చెప్పినట్టు చేస్తున్నాం' అని మంత్రి జూపల్లి తెలిపారు. 'జిల్లా మంత్రిగా నేనే టన్నెల్‌లోకి వెళ్లి వచ్చా. మమ్మల్ని రానివ్వలేదు అని కొందరు డ్రామా చేశారు. రావడానికి అనుమతి ఇచ్చింది మేమే, రాజకీయ లబ్ది కోసం డ్రామా చేస్తున్నారు. మీరేమైనా అధికారంలో ఉన్నప్పుడు అనుమతి ఇచ్చారా?. వచ్చి చూడాలి అనుకుంటే.. 100 వాహనాల్లో వస్తారా?. పాలమూరు రంగారెడ్డిలో ప్రమాదం జరిగితే కేసీఆర్ వచ్చాడా?.. పవర్ హౌస్ మునిగితే కేసీఆర్ వచ్చాడా?, మంత్రి వచ్చాడా?.. కొండగట్టు ప్రమాదంలో 65 మంది చనిపోతే కేసీఆర్ వెళ్ళాడా?.. కాళేశ్వరం టన్నెల్‌లో ఏడుగురు చనిపోయినపుడు కేసీఆర్, హరీష్ పోయాడని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు.

# అధికారం ఇస్తే.. అభివృద్ధిపై కాక కక్షలపైనే కాంగ్రెస్ పాలన


**కొల్లాపూర్:** ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అభివృద్ధి చేయడం మానేసి బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టడానికి కక్షపూరితంగా పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేసిన వారి చిట్టా పింకు బుక్‌లో రాస్తామని టైం వచ్చిన రోజున వారి సంగతి తేలస్తామని ప్రతిపక్షాలపై దాడులు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. శుక్రవారం కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. సింగోటంలో లింగాకారంలో లక్ష్మీనరసింహస్వామి వారు ఉండడం అన్నది చాలా ప్రత్యేకమైనటువంటి క్షేత్రంగా గమనిస్తూ ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారి దగ్గరికి దర్శనం చేసుకోవడానికి వస్తూ ఉంటారని మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేకమైన క్షేత్రం కోసం కేసీఆర్ రూ. 17 కోట్లు మంజూరు చేస్తే మరి ఆ దేవుడికి ఇచ్చిన డబ్బులు కూడా జూపల్లి కృష్ణారావు క్యాన్సిల్ చేయడం అన్నది దౌర్భాగ్యం అన్నారు. ఒక ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పథకాలు ఇంకొక ప్రభుత్వంలో కొనసాగాలని పేర్కొన్నారు. కానీ ఏదో ప్రజల మీద కక్ష కట్టినట్లు దేవుడిపై కక్ష కట్టి కేసీఆర్ ఇచ్చినటువంటి రూ. 17 కోట్లను క్యాన్సిల్ చేయించడం చాలా దారుణమన్నారు. తక్షణమే క్యాన్సిల్ చేసినటువంటి డబ్బుల్ని తీసుకొని వచ్చి ఆలయ అభివృద్ధి కోసం జూపల్లి కృష్ణారావు కృషి చేయవలసిందిగా డిమాండ్ చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున నిలబడ్డటువంటి ఏ నాయకుడైనా సరే ఒక ఫేస్‌బుక్‌లో చిన్న పోస్టులు పెట్టిన లేకపోతే ఏదైనా నిలబడి ప్రశ్నించిన కూడా కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నటువంటి ఘటనలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ నాయకులపై దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్ రెడ్డిని చంపడం కూడా జరిగిందని గుర్తుచేశారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి సొంత జిల్లా అయినా జూపల్లి కృష్ణారావు మంత్రివర్గంలో ఉన్నప్పటికీ కూడా పోలీస్ వాళ్ళ కేసు మీద పురోగతి లేకపోవడం అన్నది చాలా దారుణమని కేవలం ప్రభుత్వానికి హంతకులకు కొమ్ముగాస్తున్నారు తప్పితే ప్రజల పక్షాన మీరు నిలబడలేదని విమర్శించారు. జూపల్లి కృష్ణారావు టూరిజం మంత్రిగా కాకుండా కొల్లాపూర్ నియోజక వర్గానికి అప్పుడప్పుడు వస్తూ టూరిస్ట్ మంత్రిగా వ్యవహారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో పండే మామిడికాయలను దేశంలోని నలుమూలాలతోపాటు ఇతర దేశాలకు కూడా ఎగుమతి జరుగుతుంటాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో కొల్లాపూర్ ప్రాంతంలో మామిడి మార్కెట్ మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి ఎక్కడ కూడా కనబడడం లేదు.. పదేపదే ప్రభుత్వం ఊదరగొడుతూ రైతుబంధు రుణమాఫీ అని చెప్పారు. కానీ ఇంతవరకు పూర్తిస్థాయిలో ఎక్కడ అమలు జరగలేదు. జనవరి 26 తేదీలోపు టకీటకీ మని రైతు భరోసా డబ్బులు పడతాయన్నారు. ఇప్పుడు మళ్లీ మార్చి 30 అని చెప్తున్నారు. కనీసం ఆ తేదీలోపైన రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలన్నారు. ప్రభుత్వము రైతులను, విద్యార్థులను ఆదుకుంటలేదన్నారు. ఇతర పార్టీ నాయకులపై కక్ష కట్టి వారిపై ఆగడాలకు పడుతున్నారన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేయకుండా బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. నిన్న రాత్రి సాతపూర్ గ్రామంలో ఇవాళ మీటింగ్ కోసం ఫ్లెక్సీ కడుతుంటే బీఆర్ఎస్ కార్యకర్త పరమేష్‌పై దారుణంగా 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కలసి దాడి చేశారన్నారు. నీతి నిజాయితీగా పనిచేసి కొట్లాడి తెలంగాణను తీసుకొచ్చామన్నారు. ప్రతిపక్షాల మీద దాడి చేస్తే ఏమొస్తుందన్నారు. ముఖ్యమంత్రి మీ మహబూబ్‌నగర్ జిల్లా గడ్డ మీద నుంచి చెప్తున్నాను. మేము కూడా పింకు బుక్ మెయింటెన్ చేస్తాము. కార్యకర్తలపై నాయకు లపై దాడి చేసిన వారి చిట్టా రాస్తాం మా టైం వచ్చినప్పుడు చెప్తామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్, దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఏరంగం సంతోషంగా లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్టకు చేరిందని అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదం పొందుతున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. హెలికాప్టర్ యాత్రలు చేస్తూ.. చేపకూర విందులతో ఎంజాయ్ చేస్తున్నారంటూ కాంగ్రెస్ మంత్రులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. "అన్నం వండలేదు గుడిలో తినండి" అని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. కొండనాగులలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో శివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే మధ్యాహ్న భోజనం గుడిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరం రామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి హాస్టల్ సిబ్బంది వంట చేయడం మానేశారని కేటీఆర్ తెలిపారు. భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక విద్యార్థులు పస్తులు ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పండగ పూట విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా, అన్ని కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తినమని చెప్పడం ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కేబీఆర్ పార్కు విస్తరణ పనులపై హైకోర్టులో విచారణ

**పిటిషనర్ల వినతి స్వీకరించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశం**



**హైదరాబాద్:** నగరంలోని కేబీఆర్ పార్కురహ దారి విస్తరణకు సంబంధించి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రహదారి విస్తరణ వల్ల 306 ఇళ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోతున్నామని రోడ్డు నెం 92లో ఉన్న కాలనీవాసుల పిటిషన్ వేశారు. 100 నుంచి 120 ఫీట్ల వరకు విస్తరణ చేపడుతున్నారనట్లు పిటిషనర్లు తెలిపారు. విరించి ఆస్పత్రి చౌరస్తా నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు విస్తరణ చేయాలని నిర్ణయించారని, రహదారి విస్తరణపై సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని కాలనీవాసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు మార్కింగ్ వేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రహదారికి మరోవైపు ప్రభుత్వ భూమియే ఉందన్నారు. అటువైపే పూర్తిగా విస్తరణ చేపడితే నష్టం తగ్గుతుందని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. దీనిపై విచారించిన హైకోర్టు.. మరోసారి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వాలని పిటిషనర్లను ఆదేశించింది. పిటిషనర్ల వినతిపత్రాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు న్యాయస్థానం ఆదేశిస్తూ.. పిటిషన్లపై విచారణ ముగించింది.

### ఆదోని పట్టణంలోని ఇంద్రనగర్ కాలనీలో ఎమిలి పాఠశాల నందు

# ఘనంగా సైన్స్ డే వేడుకలు...

**కర్నూలు జిల్లా( ఉదయం న్యూస్)**



శుక్రవారం:– ఆదోని పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో ఏమిలి పాఠశాల నందు ఘనంగా సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. సైన్స్ డే వేడుకలను ముఖ్య అతిథులు నెహ్రూ మెమోరియల్ పాఠశాల సైన్స్ టీచర్ ఆనంద్ చేతులు మీదుగ ప్రారంభించారు..ఈ సందర్భంగా అతిథి గా ఉపాధ్యాయులు ఆనంద్ గారు, కోటప్ప గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తదితర ప్రాజెక్టులు అద్భుతంగా చేశారని పాఠశాలకు వచ్చినటువంటి అతిథులకు సైతం క్లుప్తంగా వివరంగా అర్థమయ్యే విధంగా ప్రాజెక్టులను వివరించడం జరిగిందని ఇలాంటి ప్రాజెక్టులు నేనెక్కడ చూడలేదని ఇలాంటి పాఠశాలలో ఇంత అద్భుతంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఎల్కేజీ పిల్లలు కూడా ఈ సైన్స్ ఫెయిర్ లో పాలుపంచుకున్నారంటే వీరి వెనకాల ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని ముందుగా ఈ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని విద్యార్థిని విద్యార్థుల సైతం వారు తయారు చేసినటువంటి ప్రాజెక్టులను అద్భుతంగా వివరించారని విద్యార్థులను అందరిని అభినందిస్తున్నానని తెలిపారు... ఈ పాఠశాల నందు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరువయ్యే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని కోరారు... పాఠశాల కరెస్పాండెంట్ %=% కొర్నేలి మాట్లాడుతూ మా పాఠశాలలో ఈ వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, పిల్లలు స్వయంగా చేయడం ద్వారా క్రియేటివిటీ పెరుగుతుందని, ఈ వేడుకలకు ఎంతో కృషి చేసినటువంటి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు వచ్చినటువంటి అతిథ ప్రత్యేకంగా మా పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్ దీవెన, తెలుగు టీచర్ విజయభాస్కర్, సైన్స్ టీచర్ శేఖర్, ప్రధానోపాధ్యాయురాలు మమత, పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – డాక్టర్ సుజాత గారు, మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు

**పత్తికొండ నూర్: (ఉదయంన్యూస్)**



పత్తికొండ లోని బండిగేరి దగ్గర ముస్లిం వీధి నందు ఆనంద్ కుమార్తె కృష్ణ సునంద అనే 8 ఏండ్ల అమ్మాయికి డెంగ్యూ జ్వరము నమోదు కావడం వలన ఆ వీధి నందు ఇంటింటికీ తిరిగి లార్వాలను గుర్తించి నీటిని తొలగించడమైనదీ.ఈ సందర్భముగా డాక్టర్ సుజాత గారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

సమాజ భాగస్వామ్యముతోనే డెంగ్యూవ్యాధిని, చికెన్ గున్యా, మలేరియానివారించవచ్చుని ,దోమలు పుట్టకూడదు దోమలు కుట్టకూడదు అనే నినాదంతో ,ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని,ఆడ ఎడిస్ ఈజిప్ట్ జాతికి చెందిన టైగర్ దోమ ద్వారా డెంగ్యూ జ్వరము , చికెన్ గున్యా జ్వరం వచ్చునని కావున వెంటనే రక్త పరీక్ష చేపించు కొని మందులు వాడాలని, దోమలు పెరగకుండా నీటి నిల్వలు లేకుండా చూడాలని,ఇంటి పరిసరాలలో రోళ్ళు, టైర్లు, కొబ్బరి బొండాలు, టెంకాయచిప్పలు, ప్లాస్టిక్ వస్తువులు లేకుండా చూడాలని, ఫ్రైడే డ్రైడే పాటించాలని, సాయంత్ర పూట వేపాకుపొగ వేసుకొనవలెనని మరియు తినేటు వంటి ఆహారము, త్రాగే నీరు కలుషితం కావడము వలన వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశం ఉందని కావున ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని త్రాగే నీరు వేడి చేసి చల్లారిన తర్వాత త్రాగాలని అవగాహన కలిగించడమైనది.ఆ వీధి నందు దోమల నివారణ మందు పిచికారీ చేయించడమైనది.ఈ కార్యక్రమము నందు ఆరోగ్య పర్యవేక్షకులు ప్రకాష్, వరలక్ష్మి ,యం ఎల్ హెచ్ పీ కరుణ, ఆరోగ్యకర్య కర్త కళావతి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవం

**పత్తికొండ నూర్ :(ఉదయం న్యూస్)**



పత్తికొండ స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళి అర్పించారు. పాఠశాలలో విద్యార్థులు ప్రత్యేకంగా తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్స్ ప్రదర్శనశాలను ప్రధానోపాధ్యాయురాలు వి.మాలతీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులతో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిశోధనల వైపు అడుగులు వేయాలి




**రాయచోటి ,ఫిబ్రవరి 28: (ఉదయం ప్రతినిధి)**

విద్యార్థులు పరిశోధనల వైపు అడుగులు వేసి విజ్ఞానం సాధించాలని ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి ఆకాంక్షించారు శుక్రవారం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు.

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగపు ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని వివరిస్తూ పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి సాధ్యమవుతుందని, కావున ప్రతి ఒక్కరూ విద్యార్థి దశనుండే పరిశోధనల వైపు అడుగులు వేసి నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని సూచించారు. గ్రామీణ విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందని ఈ విద్యార్థులకు కళాశాలల యాజమాన్యాలు తగిన రీతిలో ప్రోత్సాహం అందిస్తే మాణిక్యాలుగా తయారవుతారని తెలిపారు. ప్రతి విద్యార్థి సైంటిస్ట్ గా ఎదగాలని కోరారు. ప్రతి విద్యార్థికి సైన్స్ లోని మెలకువలను సులభతరంగా తెలియజేస్తే ఆ విద్యార్థి సైన్స్ పట్ల ఆకర్షితులై సైంటిస్టులుగా మారుతారని వివరించారు. అందుకే రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులలోని నైపుణ్యాలను వెలికి తీయడం జరుగుతుందన్నారు అలాగే విద్యార్థి దశ నుండే పాఠశాలలలో లాబ్ లో విద్యార్థులకు సైన్స్ పట్ల సైంటిస్ట్ గురించి విపులంగా వివరించినప్పుడు మంచి ఫలితాలు సాధించవచ్చునని చెప్పారు .ఈ సందర్భంగా ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులు ఆధునిక టెక్నాలజీతో ఆవిష్కరించిన నూతన నమూనాలను మరియు వాటి పనితీరును తెలుసుకొని విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

పరిశోధనల గురించి వివరిస్తున్న ఇంజనీరింగ్ అధ్యాపక బృందం.

# వేసవి ప్రారంభంలోనే.. భానుడి ప్రతాపం

**40 డిగ్రీలకు చేరువలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు**

**రాత్రి పూట పెరుగుతున్న టెంపరేచర్**

**అధికమవుతున్న కరెంట్ వినియోగం**

**వాతావరణ మార్పులతో వ్యాధులకు అవకాశం**

**జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్య నిపుణులు**

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్ )**



పత్తికొండ నియోజవర్గంలో ఎండలు దంచికొడుతున్నాయి.వేసవి ప్రారంభం కాకముందే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు.పలు ప్రాంతాల్లో 40 డిగ్రీలకు చేరువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీల మేర ఎకువగా రికార్డవుతున్నాయి.తేమ శాతం తగ్గడంతో జనం ఉక్క పోతతో ఇబ్బంది పడుతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలు ఉక్కిరిబికిరి చేస్తున్నాయి. మధ్యాహ్నం వేళల్లో భగభగ మండుతున్న ఎండని చూసి ప్రజలు ఇండ్ల నుంచి బయటికి వచ్చేందుకు భయపడుతున్నారు. ఫిబ్రవరిలోనే ఎండలు ఇలా ఉంటే వచ్చే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఫిబ్రవరి నెలలోనే 1 నుంచి ఇప్పటి వరకు 20 రోజుల్లో 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగాయి. గతేడాది ఫిబ్రవరిలో 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు మాత్రమే రికార్డ్ అయ్యాయి. మరోవైపు రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరిగిపోతున్నాయి. మండే ఎండలకు తోడు గాలిలో తేమ శాతం కూడా పడిపోతున్నది.

**సీజనల్ వ్యాధులకు ఆస్కారం...**

చలి కాలం పోయి,వేసవి వచ్చేస్తున్నది. దీంతోపాటు సీజనల్ వ్యాధులు కూడా దరి చేరే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.జ్వరం, జలుబు,అతిసారం,నీళ్ల వీరేచనాలు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయ్ అంటున్నారు. ఈ సీజన్లో వచ్చే ఆటల(చికెన్ పాక్స్), కామెర్లు వచ్చే ఆసారం ఉందని. గవద బిళ్లలు, టైఫాయిడ్, పొంగు కూడా వ్యాపించే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**ద్రవ పదార్థాలు తీసుకోవాలి... డాక్టర్ కల్పన**

ఎండలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు బయటికెళ్లేముందు తప్పకుండాజాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఆరు బయట పనిచేసే వారుసూర్యరశ్మి కాపాడుకునేలా జాగ్రత్త పడాలని, తరుచూ నీళ్లు తాగాలని,ఎకువగా నిమ్మరసం, కొబ్బరి నీళ్లు లాంటి ద్రవ పదార్థాలుతీసుకోవాలని అంటున్నారు. తెలుపు రంగు, లేత రంగులు పలుచని కాటన్ వస్త్రాలు ధరించాలని, తలకు వేడి తగలకుండా టోపీపెట్టుకోవాలని ,ఓఆర్ఎస్ద్రావణ ం తాగితే వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు అంటున్నారు .చంటిపిల్లలు, గర్భిణులు,వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు వడగాల్పులకు గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచనలు ఇస్తున్నారు.వడదెబ్బకు గురైన వారిని ప్రాథమిక చికిత్స అనంతరం స్థానిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని,కాఫీలు, టీలు అధిక వేడి సమయంలో తీసుకోకూడదని హెచ్చరిస్తున్నారు.

పిల్లలు,వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలిచలి కాలం ముగుస్తున్నది. వేసవి సమీపిస్తున్నది. కాలం మారుతుండటంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. నీరు ఎంత ఎకువ తీసుకుంటే అంత మంచిది కాదని, ఎండలో ఎకువగా తిరిగితే డయేరియా రావొచ్చని,చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని, రానున్న రోజుల్లో వృద్ధులు వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు.

## వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ సూచించారు.

**పత్తికొండ నూర్( ఉదయం న్యూస్)**



వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ సూచించారు. కర్నూలు జిల్లా పత్తికొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నియోజకవర్గస్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాలలో ఏ గ్రామంలోనైనా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. పత్తికొండ పట్టణంలోని ప్రతివాడుకు రెండు రోజులకు ఒకసారి కచ్చితంగా తాగునీరు సరఫరా చేయాలని గ్రామ పంచాయతీ అధికారులకు ఆదేశించారు. పట్టణానికి పందికోన రిజర్వాయర్ నుండి తాగునీరు సరఫరా చేయాలని ప్రస్తుతం గ్రామాల్లో ఎన్ని రోజులకు తాగునీటి సరఫరా చేస్తున్నారని, భూగర్భ జలాలు అడుగంటే అవకాశం ఉన్నందువలన నీటి సమస్య ఉత్పన్నమయ్యే గ్రామాలను గుర్తించి బోర్లను లోతు తవ్వడం, కొత్తబోర్లు అవసరమయ్యే ప్రాంతాలను గుర్తించాలన్నారు. కొన్ని గ్రామాల్లో పారిశుధ్య లోపం కనిపిస్తోందని, పంచాయతీ కార్యదర్శులు వారంలో నాలుగు రోజులు ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయించాలన్నారు. తుగ్గలి మండల పరిధిలోని గిరిజన గ్రామాలకు తాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. పత్తికొండ చెరువు అలుగు ప్రాంతంలో

రెండున్నర ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయని దీనిపై జలవనరులశాఖ, రెవెన్యూశాఖ గ్రామపంచాయతీ, సంయుక్తంగా సర్వే నిర్వహించి, ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పశువైద్య, ప్రజల వైద్యం వారి ఇళ్ల వద్దకే అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో %Rdo% భరత్ నాయక్ , ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ,%Rws%

డిపార్ట్మెంట్, పంచాయతీ డిపార్ట్మెంట్,%R& B% డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వారు పాల్గొన్నారు.

## యరపతినేని, గురజాల గొప్పతనాన్ని గురుతుచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**అసెంబ్లీలో జరిగిన టీడీఎల్పీ సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**పిడుగురాళ్ల , ఉదయం న్యూస్,**




ఫిబ్రవరి 28 : తెలుగుదేశం పార్టీ ప్రయాణం, 2014 లో ప్రభుత్వ ఏర్పాటులో గురజాల నియోజకవర్గం, యరపతినేని ప్రత్యేకత, ప్రాధాన్యాన్ని మరోసారి గుర్తుచేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. శుక్రవారం బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం జరిగిన టీడీఎల్పీ కీలక సమావేశంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు సీఎం చంద్రబాబు నాయుడు. 2014లో తెలుగుదేశం పార్టీ పునరాగమనం, ప్రభుత్వ ఏర్పాటులో ఇక్కడి నుంచే నాంది ప్రస్తావన జరిగిందన్నారు. 2013 సెప్టెంబర్ 1న ఆత్మగౌరవ యాత్ర ఎక్కడ నుంచి మొదలుపెట్టాలని ఆలోచిస్తున్నప్పుడు యరపతినేని ముందుకు వచ్చి గురజాల నియోజకవర్గం నుంచి ప్రారంభించాలని కోరారని తెలిపారు సీఎం చంద్రబాబు. ముందుకొచ్చి యాత్ర చేపట్టిన దగ్గర్నుంచి యరపతినేని దగ్గరుండి విజయవంతం చేశారన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆ ఆత్మగౌరవ యాత్రతో విజయం సాధించి 2014లో అధికారంలోకి వచ్చామని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

## ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలి

**నరసరావుపేట ఆర్డీవోకు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 28 :**



అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు పల్నాడు జిల్లా నరసరావుపేట ఆర్డీవో కార్యాలయం ఏవో కి ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని కోరుతూ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా పలనాడు జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు మాట్లాడుతూ, జిల్లాలో కొన్ని ఇంటర్మీడియట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులకు మార్చి 1వ తేదీ నుంచి జరుగునున్న ఇంటర్మీడియట్ పరీక్షల హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.

హాల్ టికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా హాల్ టికెట్లు ఇవన్నీ కాలేజీల పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరావు అధికారులను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో దాసరి హేమంత్, ఎం హర్ష, షేక్ యాసిన్ తదితర నాయకులు ఉన్నారు.

## బీసీల బడ్జెట్ మంత్రి ఎస్. సవిత హర్షం ఎన్నికల హామీలను నెవర్చేలా బడ్జెట్ రూపకల్పన

**అమరావతి, ఉదయం న్యూస్**



బీసీల చరిత్రలో ఎరుగని కేటాయింపులురూ.47,456 కోట్లు కేటాయింపు5 ఏళ్లలో బీసీలకు జగన్ వెచ్చించింది రూ.1,36,379 కోట్లే2 ఏళ్లలో రూ. 86,464.17 కోట్లు కేటాయించిన సీఎం చంద్రబాబువెయ్యి కోట్లతో ఆదరణ పథకం పునరుద్ధరణ

కాపులకు రూ.4,890 కోట్లు. ఈడబ్ల్యూఎస్ కు రూ.10,619 కోట్లునేతన్నలకు, నాయీబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్

సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావులకు ధన్యవాదాలు : మంత్రి సవితసీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీలకు వెన్నుదన్నుగా నిలిచే బడ్జెట్ అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత హర్షం వ్యక్తంచేశారు. రూ.వెయ్యి కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బీసీలకు అత్యధిక కేటాయింపులు చేసిన బడ్జెట్ ఇదేనంటూ సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావుల కేశవ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా రూ. 3,22,359 కోట్లు భారీ బడ్జెట్ ను మంత్రి పయ్యావుల ప్రవేశపెట్టారన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాల కోసం భారీ ఎత్తున నిధులు కేటాయించారన్నారు. పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, తల్లికి వందనం పథకం అమలుకు 9,407 కోట్లు కేటాయించారన్నారు. వ్యవసాయానికి 48,340 కోట్లు కేటాయిస్తూ, రైతులతో పాటు బీసీలకూ బడ్జెట్ లో పెద్దపీట వేశారు. ముఖ్యంగా బీసీలకు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కేటాయింపులు చేశారన్నారు. ఉమ్మడి ఏపీలోనూ ఇంత పెద్ద మొత్తంలో బీసీలకు బడ్జెట్ కేటాయింపులు చేయలేదన్నారు. గతేడాది రూ.39,007 కోట్లు కేటాయిస్తే, ఈ ఏడాది రూ.47,456 కోట్లు కేటాయించారని, గతేడాది కంటే 8,450 కోట్లు అదనమని తెలిపారు. రెండేళ్లలో రూ.86,464 కోట్లు:ప్రస్తుత బడ్జెట్ లో రూ.47,456 కోట్లు, గతేడాది రూ.39,007 కోట్లు...ఇలా రెండేళ్లలో రూ. 86,464.17 కోట్లు కేటాయించారని మంత్రి సవిత తెలిపారు. జగన్ 5 ఏళ్లలో బీసీలకు రూ.1,36,379 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం రెండేళ్లలోనే 86,464.17 కోట్లు బీసీల అభ్యున్నతికి వెచ్చిస్తోందన్నారు. బీసీల పట్ల సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి తెలిపారు. బీసీలకు కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు దారిమళ్లించిన ఘనుడు జగన్ అని మంత్రి సవిత విమర్శించారు. వెయ్యి కోట్లతో ఆదరణ పునరుద్ధరణ:

కనుమరుగవుతున్న కులవృత్తులకు సీఎం చంద్రబాబు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా రూ.1000 కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ ఆదరణ పథకాన్ని నిలిపేసి బీసీల కడుపు కొట్టారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు రాకతో మరోసారి ఆదరణ పథకం పునరుద్ధరిస్తున్నామని, కుల వృత్తులకు మంచి రోజులు వచ్చాయని మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు.

రూ.4,890 కోట్లతో కాపులకు అందలం:

బీసీలతో పాటు ఆర్థికంగా ఉన్న వెనుకబడిన కులాలకు కూడా సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. దీనిలో భాగంగా ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రూ.10,619 కోట్లను బడ్జెట్ లో కేటాయించారన్నారు. ఇందులో కాపులకు రూ.4.890 కోట్లు కేటాయించి, ఆ సామాజిక వర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు సీఎం చంద్రబాబునాయుడు మరోసారి రుజువు చేసుకున్నారన్నారు. ఈబీసీ కార్పొరేషన్ కు రూ.916.77 కోట్లు, బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ.345.45 కోట్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్ కు రూ.545.05 కోట్లు, క్షత్రియ కార్పొరేషన్ కు రూ.260.18కోట్లు, కమ్మ కార్పొరేషన్ కు రూ.1,711.42 కోట్లు, రెడ్డి కార్పొరేషన్ కు రూ.1,946.56 కోట్లు కేటాయించినట్లు మంత్రి సవిత వెల్లడించారు.

నేతన్నకు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్:

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికులకు, నాయీ బ్రాహ్మణులకు, మత్స్యకారులకు ఉచిత విద్యుత్ అందివ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నామన్నారు. సెలూన్ షాపులు నిర్వహించే నాయీబ్రాహ్మణులకు కూడా 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.450 కోట్లు వెచ్చిస్తోందని మంత్రి తెలిపారు.

చేనేతకు రూ.138.08 కోట్లు:

రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి అధిక ప్రాధాన్య మిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ అందిస్తూనే, ప్రస్తుత బడ్జెట్ లో చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం రూ.138.08 కోట్లు కేటాయించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్పుల కింద 3,377 కోట్లు కేటాయించినట్లు ఆ ప్రకటనలో మంత్రి సవిత వెల్లడించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# విజ్ఞాన శాస్త్రం లేనిదే జీవిత మనుగడ లేదు

**ఉదయం న్యూస్ :-నేడు డోన్**




పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రశేఖర వెంకట రామన్ భారత్ కు చెందిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త అని, రామన్ ఎఫెక్ట్ (%ఖుఝఅ జుటటవష్%) ను కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. "పారదర్శక పదార్థం గుండా కాంతి ప్రయాణించినప్పుడు.. అది చెల్లాచెదురుగా ఉంటుంది. ఇది తరంగదైర్ఘ్యం మరియు శక్తిలో మార్పులకు దారితీస్తుంది. దీనినే రామన్ ఎఫెక్ట్ అంటారు". 1928, ఫిబ్రవరి 28న సి.వి.రామన్ ఈ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్నారు. భౌతిక శాస్త్ర రంగంలో ఆయన చేసిన విశేష కృషికి గాను 1930లో ఆయనకు భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి కూడా లభించింది. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు వెంకట రమణ, వెంకట లక్ష్మి, సుబ్బారాయుడు, రఘునాథ్, ఎస్తేరమ్మ,రమేష్, శ్రీనివాసులు మాట్లాడుతూ
ఈ ఏడాది జాతీయ సైన్స్ దినోత్సవం లో భారత దేశ సమగ్ర అభివృద్ధిలో సైన్స్ ప్రాముఖ్యతను గుర్తించడం తో పాటు, దేశీయంగా వివిధ వర్గాల పౌరులకు తమ దైనందిన జీవితంలో ఉపయోగపడేలా సైన్స్ ను, సైంటిఫిక్ రీసెర్చ్ ను ప్రోత్సహించడానికి రూపకల్పన చేశారన్నారు. మానవ సంక్షేమంలో శాస్త్రవేత్తల కృషి, విజయాలను గుర్తించడం కూడా ఈ దినోత్సవం లక్ష్యం. ప్రపంచవ్యాప్తంగా సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చెందిన విధానాన్ని అర్థం చేసుకోవడం, అలాగే, ఈ రంగంలో మరింత
కృషి చేయాల్సిన అంశాలను అన్వేషించి ఆ దిశగా కృషి చేయడం.. తదితర
మార్గాలు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడానికి ఉన్న ఉత్తమ మార్గాలని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన అనేక కృత్యాలు, ప్రయోగాలు, వర్కింగ్ మోడల్స్ లను విద్యార్థులు , ఉపాధ్యాయులు తిలకించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మీ కాంత రెడ్డి, మద్దిలేటి, విజయకుమార్, సుభాన్, జయసుబ్బారాయుడు, శివన్న, బాబు, ఆదినారాయణ, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, హుస్సేన్ భాను, ముని రాజు, మహేష్,అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం శంకుస్థాపన చేయనున్న సమీకృత గురుకుల , 500 పడకల ఆసుపత్రికి మాజీ బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెట్టాలి

**ఉదయం న్యూస్ వనపర్తి**



సమీకృత గురుకులానికి జయరాములు యాదవ్ పేరు500 పడకల ఆసుపత్రికి డా.బాలకిష్టయ్య ముదిరాజ్ పేరు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి రాచాల యుగంధర్ గౌడ్ వినతిసిఎంతో మాట్లాడి మాజీ ఎమ్మెల్యేల పేర్లు పెడతామని ఎమ్మెల్యే స్పష్టమైన హామీఎమ్మెల్యే స్పందనపై బీసీ నాయకుల హర్షంమార్చి 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే శంకుస్థాపన చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మరియు 500 పడకల ఆసుపత్రికి దివంగత మాజీ ఎమ్మెల్యేలు మూలమాల్ల జయరాములు యాదవ్ మరియు డాక్టర్ ఎ.బాలకిష్టయ్య ముదిరాజ్ పేరు పెట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రితో మాట్లాడి వాటికి మాజీ బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెడతామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి సానుకూలంగా స్పందించడంతో బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## గండికోట ( ఎద్దుల ఈశ్వర్ రెడ్డి) ప్రాజెక్టు నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న పరిహారం, పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు ఆందోళన ఉధృతం కలెక్టరేట్ వద్ద ఆందోళనలో గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి

### కనకాంబరాలు అమ్మి కడుపు నింపుకుంటున్న కొండాపురం నిర్వాసితులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




కడప జిల్లా కొండాపురం మండలంలోని ఎద్దుల ఈశ్వరరెడ్డి (గండికోట) జలాశయం ముంపు గ్రామాల ప్రజానీకం సర్వస్వం కోల్పోయి, కన్నతల్లి లాంటి ఉన్న ఊరును, ఇళ్ళను, పొలాలను త్యాగం చేయడం మూలాన ఎద్దుల ఈశ్వరరెడ్డి జలాశయం పూర్తి అయి దాదాపు 10 సంవత్సరాలు పూర్తయిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పరిహారం తక్షణం చెల్లించి, పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలతోపాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలాశయం పూర్తి సామర్థ్యం 26.85 టి.యం.సి.ల నీటితో నిండు కుండలా వున్నది. అయితే ఈ జలాశయం కొరకు సర్వం కోల్పోయిన వారికి ఉపశమనం కల్పించే చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాల ఉదాశీన వైఖరి ఆలంబిస్తుందన్నారు. గత ప్రభుత్వం 22 గ్రామాల వారికి 6.75 లక్షల ఉన్న అమౌంటును మేము 10 లక్షలు ఇస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేశారు. కాని 7 గ్రామాల వారికి మాత్రమే ఇచ్చారు. 8వ గ్రామం పెంజ అనంతపురం గ్రామానికి 26 మందికి మాత్రమే ఇచ్చారు. ఇంకా 14 గ్రామాల వారికి 3.25 లక్షలు ఇవ్వవలసి ఉన్నది. దానిని కూటమి ప్రభుత్వం వెంటనే ఇచ్చే విధంగా చూడాలి అన్నారు.
22 గ్రామాలలో అర్హులై ఉండి గెజిట్లో పేరుండి ఇంకా పునరావాసం రాక ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. దయచేసి వారికి వెంటనే పునరావాసం ఇవ్వాలి.
రెండవ విడతలో ఏర్పాటైన కాలనీల్లో మౌలిక వసతులు (రోడ్లు, కరెంటు, నీరు, సైదు కాలువలు, అంగన్వాడి కేంద్రాలు, స్కూల్స్) వెంటనే నిర్మించాలి అని డిమాండ్ చేశారు
కొండాపురం మండల హెడ్క్వార్టర్స్లో ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయం, హైస్కూలు, కాలేజి, యం.ఆర్.ఓ, అఫీసు, యం.పి.డి.ఓ. అఫీసు, పశువుల ఆసుపత్రి, పోలీసు స్టేషన్, బస్టాండు, ఆసుపత్రి వెంటనే నిర్మించాలి అన్నారు.
గండికోట ప్రాజెక్టులో సర్వం కోల్పోయి ఉపాధి లేక రైతు కూలీలు దినసరి కూలీలు కొండాపురం చుట్టూ 10 కిలోమీటర్లు ఉపాధి కొరకు వెళుతున్నారు. ఒకప్పటి మధ్యతరగతి రైతు ఈ రోజు కూలీ పనులకు వెళ్లి తన కుటుంబాన్ని పోషించుకోవలసి వుస్తున్నది. ముంపు వాసుల ఉపాధి కొరకు ఒక చిన్నపాటి పరిశ్రమను ఏర్పాటు చేసి ముంపు వాసుల ఆకలి తీర్చాలి అన్నారు గతంలో సర్వే నిర్వహించడంలో అధికారుల తప్పిదం వలన అర్హులైన, నిజమైన ముంపువాసులు ఇంకా 450 మంది కొండాపురంలో ఉన్నారు. వారి ఆధారములు పరిశీలించి సరియైనవి అని అధికారులు నిర్ధారించి జమ్మలమడుగు %=ణూ% ఆఫీసుకు పంపినారు. వాటిని గెజిట్లో చేర్చి నిజమైన ముంపువాసులకు న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు కొండాపురం గ్రామంలో 2019లో మొదటి సప్లిమెంటరీ లిస్టులో 547 మందిని అర్హులుగా గుర్తించి, గెజిట్లో చేర్చి గత ప్రభుత్వం వారితో బాండ్ల మీద సంతకాలు కూడా పెట్టించుకొని వారిని నట్టేట ముంచినారు. వారికి సంబంధించిన పునరావాసం వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలి అని కోరారు
కొండాపురం మండలంలో ఎద్దుల ఈశ్వరరెడ్డి (గండికోట) ప్రాజెక్టుకు పడమటి భాగంలో ఉన్న గ్రామాలకు త్రాగు, సాగు నీరు ఇవ్వటానికి బెడుదూరు గ్రామ కొండలమధ్య ఒక చిన్నపాటి రిజర్వాయర్కట్టి పడమటి గ్రామాలకు న్యాయం చేయాలి అన్నారు
కొండాపురం గ్రామంలో ముంపుకు గురి అయిన ముంపు వాసులు నూతన బైపాస్ క్కు ప్రక్కన రామసుబ్బారెడ్డి నగర్, శాంతినగర్, తాతయ్యగుట్ట, ఎస్సీ కాలనీకి సంబంధించి మౌళిక వసతులు (రోడ్లు, నీటి వసతి, డ్రైనేజీ, కరెంటు) కల్పించాలన్నారు
తాళ్ళప్రొద్దుటూరు గ్రామంలో ఖాళీ స్థలాలకు (రిజిష్టర్ పట్టా ఉన్న) పరిహారం చెల్లించిన విధంగా కొండాపుగ ఉన్న రిజిష్టర్ పట్టా ఉన్న ఖాళీ స్థలాలకు పరిహారం ఇవ్వాలన్నారు.
ఎద్దుల ఈశ్వరరెడ్డి (గండికోట) ప్రాజెక్టులో ముంపునకు గురి అయిన గ్రామాలలో ఒకటైన పెంజ అనంతపు సంబంధించి పునరావాసం 26 మందికి మాత్రమే ఇచ్చారు. మిగతా వారికి కూడా వెంటనే పునరావాసం కల్పించాలన్నారు
కొండాపురం గ్రామంలో గత బ్రిటీషు కాలం నుండి రైల్వే స్టేషన్లో ప్రతి ఒక్క రైలు ఆగి నీరు నింపుకొని ప్రయాణీకుల దాహార్తిని తీర్చుకొని, టాయిలెట్స్ కొరకు కూడా నీటిని నింపుకొని వెళుతుండేవి అటువంటి రైల్వే కొండాపురంలో ఒక్క రైలు కూడా నిలబెట్టడం లేదు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం అంతా కమర్షియల్. ఇక్కడ నుండి 4 మండలాల ప్రజలు నిత్యం ప్రయాణం చేసేవారు. 4 మండలాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభ్వుం స్పందించి గతంలో ఇక్కడ ఆగుతున్న ట్రైన్స్ ఎవైతే ఉన్నాయో వాటన్నింటిని వెంటనే ఇక్కడ ఆపే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.. గత బ్రిటీషు కాలం నుండి ఇక్కడ %ూఔ× (ూవతీఝఅవత్ ఔఞఎ ×అర్ఊబ్ఱశీఅ%) ఉన్నది. కాని ఈమధ్య దాన్ని తాడిపత్రికి మార్చాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ ప్రయత్నాలు వెంటనే ఆపివేయాలని, ఇక్కడ ఉన్న %ూఔ×% ఆఫీసును అలాగే వుంచాలని లేకుంటే ఇక్కడ భారీగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.
కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా పేదలైన వారికి ఇంటి స్థలాలు, ఇళ్లు, 2 ఎకరాలు సాగు భూమి ఇస్తామని చెప్పినారు. కొండాపురం మండలంలో ఉన్న పేదలకు ఇంటి స్థలాలు ఇళ్లు, 2 ఎకరాల సాగు భూమిని ఇవ్వాలని కోరారు.
గండికోట ప్రాజెక్టులో భాగంగా ముంపునకు గురి అయిన గ్రామాల్లో ఒకటైన కె. సుగుమంచిపల్లె గ్రామంలో సగం ఊరికి మాత్రమే పరిహారం చెల్లించి పునరావాసం కల్పించారు. మిగతా సగభాగం ఊరుకు మాత్రం నెంబర్లు వేసి ఇంటికి కొలతలు వేసి అలాగే వదిలిపెట్టారు. వారికి కూడా పరిహారం చెల్లించి పునరావసం కల్పించాలన్నారు.
తిమ్మాపురం చెరువుకట్ట క్రింద ఉన్న చిన్నపల్లె గ్రామాన్ని మునక క్రింద తీసుకున్నారు. ఎందుకంటే తిమ్మాపురం చెరువునకు నీరు వస్తే చిన్నపల్లె గ్రామం నీరుతో నిండిపోతుంది. కనుక చిన్నపల్లె గ్రామానికి పూర్తి పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తాళ్ళప్రొదుదటూరు, కొండాపురం గ్రామాల్లో ఆనాడు అధికారుల తప్పిదంవలన కొలతలు సరిగా పడనందువలన మరల %+చీూ% అధికారులతో, కలెక్టర్ గారి పర్మిషన్తో కొలతలు వేయించుకున్న సుమారు ఒక 40 ఇళ్లకు సంబంధించిన పరిహారం అందించాలన్నారు.

## తెర్నేకల్ పాఠశాల కు పూర్వ విద్యార్థి రిటైర్డ్ ఐ పి యస్ అధికారి యం.నారాయణ చేయూత

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఫిబ్రవరి 28**



మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల తేర్నేకల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులతో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాఠశాలల్లో ఉన్న కొన్ని సమస్యలను పూర్వ విద్యార్థుల దృష్టికి తీసుకు రావడం జరిగింది.అందుకు స్పందించిన పూర్వ విద్యార్థి మరియు రిటైర్డ్ ఐపిఎస్ అధికారి యం.నారాయణ తన వంతు సహాయంగా 75,000/- రూపాయలను పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి మరియు విద్యార్థుల అభివృద్ధి కోసం అందిచడం జరిగింది. మరియు విద్యార్థులు మరియు పాఠశాల అభివృద్ధి కోసం ఇప్పటివరకు ఎన్నో కార్యక్రమాలను తెర్నేకల్ ఉద్యోగుల సంఘం తరపునచేశామని తెలిపారు.ఇక ముందు కూడా ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెర్నేకల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ బాబు, ప్రధాన కార్యదర్శి వెంకప్ప ,కోశాధికారి రాజశేఖర్ మరియు నాయకులు మధుసూదన్ ,సురేష్ కుమార్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి ఉపాధ్యాయుడు అనిల్ కుమార్ మరియు ఇతర సిబ్బంది నారాయణ గారికి మరియు తెర్నేకల్ ఉద్యోగుల సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థినులు ఉండగా సరైన మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతున్నారని దానికి పరిష్కారంగా పాఠశాల ప్రహరీ గోడపై రేకులతోఎత్తైన నిర్మాణాన్ని చేపట్టడం ద్వారా విద్యార్థినులు ఎదుర్కుంటున్న సమస్యకు పరిష్కారం లభించింది అని కొనియాడుతూ ఉద్యోగసంఘం సేవలు మరువలేనివి అన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి......

**కర్నూలు జిల్లా(ఉదయం న్యూస్)**



శుక్రవారం:-ఆదోని మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అనంతమంగళం ఆంజనేయస్వామి కళ్యాణమండపం నందు కార్మిక సంఘాల " రౌండ్ టేబుల్ " సమావేశం మున్సిపల్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ %ాదీ% నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో %జ×ఖ% ఆదోని పట్టణ ప్రధాన కార్యదర్శి %ూూ%.గోపాల్. తిప్పన్న.%×చీఖజ% నాయకులు దేవిశెట్టి ప్రకాష్, %ూూ×ఖజ% నాయకులు అజయ్ బాబు, %ు% భీమేష్, కలబావిరాజు, %జ%. హుసేని. రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు %+%. ఎల్లప్ప. కొత్తూరు గంగన్న. మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జాన్ బాబు జయరాజు లక్ష్మన్న నర్సింలు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.
మున్సిపల్ కార్మికులు గత సమ్మె కాలంలో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ప్రకారం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆప్కాస్ ను రద్దు చేసే విధానాలు మానుకోవాలని %ూఖీ.జుూ×%. సెలవులు విధుల అప్పగింత ప్రైవేటు ఏజెన్సీలకు ఇచ్చే ఆలోచనలు విరమించుకోవాలని. పెరుగుతున్న జనాభా కనుగునంగా కార్మికుల సంఖ్యను పెంచాలని కాంట్రాక్ట్ కార్మికుల రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచాలని తదితర డిమాండ్ల సాధన కొరకు ఈ నెల 17వ తేదీ నుండి దశలో వారి ఆందోళన కొనసాగిస్తున్నామని మార్చ్ 3వ తేదీన సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున కార్మికులతో ధర్నా నిర్వహిస్తున్నామని అనంతరం మార్చ్ 6వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలన్నిటికీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు రౌండ్ టేబుల్ సమావేశం కుహాజరైన కార్మిక సంఘాల నాయకులు తెలియజేశారు.

# పి4 సర్వేను సమర్ధవంతంగా చేయాలి

**రాయచోటి, ఫిబ్రవరి 28 ఉదయం ప్రతినిధి)**




పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 సర్వేను సమర్ధవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవిన్యూ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో నిర్వహిస్తున్న పి4 సర్వే, పిజిఆర్ఎస్ ద్వారా మరియు రీ సర్వే, రెవిన్యూ సదస్సులలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యల అర్జీల పరిష్కార ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఉన్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది దిగువన ఉన్న 20 శాతం మందిని దత్తత తీసుకొని పేదరికం నిర్మూలించే దిశగా ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. లబ్ధిదారుల గుర్తింపులో సర్వేను సమర్ధవంతంగా కొనసాగించాలి. త్వరితగతిన వందశాతం సర్వే పూర్తి చేయాలని చెప్పారు. అలాగే పిజిఆర్ఎస్ మరియు రెవిన్యూ సదస్సులో అందిన అర్జీలను కూడా నిర్ణీతకాల పరిమితిలోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి సమస్యలపై సదస్సుల్లో వచ్చిన మొత్తం అర్జీలు ఎన్ని పరిష్కరించిన ఎన్ని పెండింగ్లో ఉన్నవి ఎన్ని అని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులు అన్నిటిని నాణ్యతతో వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రివర్యులు ఐవీఆర్ఎస్ ద్వారా కూడా ప్రజల స్పందన కూడా తెలుసుకుంటున్నారని, అర్జీల పరిష్కారంలో ఎక్కడా నిర్లక్ష్యం చూపరాదని, నాణ్యతతో పరిష్కరించాలని చెప్పారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలిమండలంలో ప్రభుత్వ భూములకు తప్పనిసరిగా రక్షణ కల్పించాలన్నారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే ఎలాంటి ఉపేక్ష లేకుండా వెంటనే స్వాధీనం చేసుకోవాలని సూచించారు. కొండల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. ఆక్రమణదారులు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. హౌస్ సైట్స్ పరిశీలన ప్రగతిపై కూడా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే పక్కాగా చేయాలని, ఒక్కరు కూడా అనర్హులు ఉండరాదన్నారు. ఇందులో ఎవరి ప్రలోభాలకు లోను కారాదని సూచించారు. సమాజంలో పేదవారికి సహాయం చేయడమే ఉద్యోగుల బాధ్యత అని, దీనిని దృష్టిలో ఉంచుకొని తమ వంతు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, తాసిల్దార్ ధనుంజయులు, ఆర్ఐ, మండల సర్వేయర్, వీఆర్వోలు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.రాయచోటిలోని శిశు గృహ నుండి 13 నెలల చిన్నారి జస్మిత ను దత్తత తీసుకున్న తమిళనాడుకు చెందిన దంపతులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ జామకూరి అభినందించారు. అన్నమయ్య జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న రాయచోటిలోని శిశు గృహ లో పెరుగుతున్న 13 నెలల చిన్నారి జస్మిత ను చట్టపరంగా దత్తత తీసుకున్న చిన్నారిని తమిళనాడుకు చెందిన దంపతులు రంగనాథన్ మరియు శరణ్య లకు రాయచోటి కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ సమక్షంలో స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి రమాదేవి ఆ శాఖ సిబ్బంది అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.చట్టపరంగా దత్తత తీసుకున్న తమిళనాడుకు చెందిన దంపతులకు మరియు స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారికి అభినందనలు తెలిపి చట్టపరమైన ఇటువంటి దత్తతలను ప్రోత్సహించాలని సూచించారు. మాతృత్వం ఒక వరం దత్తత అందుకు మరో మార్గం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి రమాదేవి మాట్లాడుతూ... తమిళనాడుకు చెందిన దంపతులు కేరింగ్స్ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో రిజర్వ్ చేసుకున్నారని దత్తత తీసుకోవాలి .

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం



**ఉదయం న్యూస్ చాగలమర్రి**

చాగలమర్రి మండలంలోని అజీమ్ బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త సర్.సి.వి. రామన్ ఎఫెక్ట్ ను ఆవిష్కరించి నేటికి 95 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర వెంకట రామన్ గారి చిత్ర పటానికి పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. పాఠశాలలోని భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సతీష్ కుమార్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నాగలి నుండి హరిత విప్లవం వరకు , చక్రం నుండి విమానం వరకు , నిప్పు నుండి అణుబాంబు వరకు, నాటకాల నుండి 3డి సినిమా వరకు, ఉత్తరాలు మొదలుకుని అంతర్జాలం వరకు ప్రపంచం అత్యున్నత దిశగా నేడు అడుగులు వేస్తున్నది అని, అదే విధంగా సాంకేతిక వైజ్ఞానిక రంగంలో ప్రగతి పదాన పురోగమిస్తూ మానవుడే నేడు మహనీయుడయ్యాడని దీనికి కారణం సైన్స్ అని ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ విలాసవంతమైన జీవన ప్రయాణం. సి వి రామన్ గారికి 1930 లో రామన్ ఎఫెక్ట్ కు గుర్తుగా నోబెల్ బహుమతి లభించింది. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 28 వ తేదీన రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, జాతీయ సైన్స్ దినోత్సవ లక్ష్యం ఏమిటంటే "వికసిత్ భారత్" కోసం సైన్స్ అండ్ ఇన్నోవేషన్ లో గ్లోబల్ లీడర్షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం రామన్ ఎఫెక్ట్ వంటి శాస్త్రీయ విజయాలను గౌరవించడం మరియు విద్యార్థుల మనసులలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ దినోత్సవ లక్ష్యం అని పేర్కొన్నారు.

# బీజేపీకి త్వరలో కొత్త అధ్యక్షుడు: నడ్డా వారసుడెవరో..?

**ఢిల్లీ, ఉదయం న్యూస్**




ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉన్న జేపీ నడ్డా
ఆయన స్థానంలో కొత్త అధ్యక్షుడి నియామకానికి ఏర్పాట్లు
మార్చి 15న నూతన అధ్యక్షుడి పేరు ప్రకటించే అవకాశం.

బీజేపీకి త్వరలో కొత్త అధ్యక్షుడు రాబోతున్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2020లో జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గతేడాది ఆయన పదవీ కాలాన్ని పొడిగించారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరోమారు కేంద్రంలో అధికారం చేపట్టింది. దీంతో నడ్డాను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఆయన స్థానంలో కొత్త అధ్యక్షుడి ని నియమించాలని పార్టీ యోచిస్తోంది.

ఈ క్రమంలో తెరపైకి పలువురి పేర్లు వచ్చాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే, పార్టీ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, మహారాష్ట్రకు చెందిన సీనియర్ నేత వినోద్ తావడే పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మార్చి 15న పార్టీ నూతన అధ్యక్షుడి పేరును ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఢిల్లీలో ఏరియాలకు పేర్లు మార్పు:

## బీజేపీ సూచించిన కొత్త పేర్లు ఇవే

**ఢిల్లీ, ఉదయం న్యూస్**



ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. 27ఏళ్ల తర్వాత హస్తినలో కమలం పార్టీ అధికారంలోకి రావడం విశేషం. బీజేపీ ప్రభుత్వం వచ్చిందో లేదో అప్పుడే మార్పులు మొదలయ్యాయి. తాజాగా ఢిల్లీలో ఏరియాల పేర్లు మార్చాలనే డిమాండ్ ను తెరపైకి తెచ్చారు అధికార పార్టీ ఎమ్మెల్యేలు. ఢిల్లీలోని నజఫ్ ఘర్ ను నహర్ ఘర్ గా, మహమ్మద్ పూర్ ను మాధవపురంగా, ముస్తఫాబాద్ ను శివ్ విహార్ గా పేర్లు మార్చాలని బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

దేశంలోని పలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పలు నగరాల పేర్లు మార్చిన సంగతి తెలిసిందే. యూపీలో అలహాబాద్ ఇప్పుడు ప్రయాగ్ రాజ్ అయ్యింది. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల్లో ఇదే తరహా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రధానంగా మొఘల్ పాలకులతో సంబంధం ఉన్న పేర్లను మార్చాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

సౌత్ ఢిల్లీ నియోజకవర్గంలోని మహమ్మద్ పూర్ పేరుని ఆర్కే పురంగా మార్చాలని అనిల్ శర్మ డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి సభలో ప్రతిపాదన పెడతానని ఆయన చెప్పారు పేరు మార్పునకు సంబంధించి ప్రజలు చాలా కాలంగా ధీమా గా ఉన్నారు.

## భారతీయ ఐక్యతకు మహాకుంభ్ నిదర్శనం: ప్రధానమంత్రి మోడీ

**ఢిల్లీ, ఉదయం న్యూస్**



భారతీయ ఐక్యతకు మహాకుంభ్ నిదర్శనం మోడీకుంభమేళా ముగిసిన అనంతరం ప్రధాని మోడీ దీనిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సవాల్‌తో కూడుకున్నదని, ఏర్పాట్లలో లోపాలుంటే క్షమించాలని కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గత 45 రోజులుగా ప్రతి రోజు దేశంలోని నలుమూలల నుంచి లక్షలాది మంది త్రివేణి సంగమం వద్దకు తరలిరావడం చూస్తున్నాను సంగంలో స్నానం చేయాలనే భావోద్వేగాలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి.

# బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకో..?

## రేవంత్ కు కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లేక తానా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా అని నిలదీశారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రు లతో మాట్లాడుతూ నిధులు తీసుకువస్తున్నానని చెప్పారు. ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రేవంత్ రెడ్డి గాలి మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారని, ఇలాంటి బెదిరింపులకు తాను భయపడనని హెచ్చరించారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు అయినా తాను అడ్డుకున్నట్లు రుజువు చూపించాలని రేవంత్‌రెడ్డి కి సవాల్ చేశారు. చేతకాని, దమ్ములేని సీఎం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మెట్రోకు సంబంధించి మొన్న ప్రతిపాదనలు పంపారని గుర్తుచేశారు. సీఎంగా ఉన్న వ్యక్తి ఏమాత్రం అవగాహన లేకుండా దుందుడు కు వైఖరితో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మెట్రో కోసం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక్క పైసా లేదని, ఆ నెపం తన మీదకు నెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి సీఎం ఉండటం తెలంగాణ ప్రజల దుర దృష్టకరమని చెప్పారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకోవాలని కిషన్ రెడ్డి హితవు పలికారు.

# ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా దర్జీలు, నిరుద్యోగ టైలర్స్ అందరికీ శుభాకాంక్షలు.

**ఉదయం న్యూస్ వనపర్తి**




ఈరోజు అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా 28 వ వార్డు వెంగల్ రావు కాలనీ లోని క్లాసిక్ టైలర్ వేణుగోపాలచారి, అలాగే రామాలయం వెనుక కీర్తి టైలర్ నరసింహ లకు ఐక్యవేదిక సభ్యులు, మరియు 27,28 వార్డు సభ్యులతో కలిపి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ, పేద వారైన,నిరుద్యోగులైన, ప్రతినిత్యం కష్టపడే తత్వం టైలర్ సోదరులదనీ,కష్టపడే వానికి కష్టాలు , అవినీతిపరులకు సుఖాలు అందుతున్న ఈ రోజుల్లో, కష్టపడే ప్రతి పనికి డబ్బున్న వాడు కార్పొరేట్ స్థానంలో పోటీ ఇస్తూ వారి కష్టాన్ని దోచుకుంటున్నారని, టైలర్స్ కు మంచి బట్ట ఇస్తే సరైన స్టిచ్చింగ్ తో బట్టలు కుడతారని, అదే రెడీమేడ్ షాపులలో బట్టలు తీసుకుంటే సైజులు సరిపోక, కుట్లు పోయి కలర్ పోయి తొందరగా పాడైపోయినా కూడా రంగుల ప్రపంచంలో రెడ్ మేడ్ కు స్థానం ఇస్తున్నారని, ఎలా కాకుండా మన మధ్యలో ఉండే కష్టజీవులకు పనితనం కల్పించాలని ప్రభుత్వం కూడా వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు వెంకటేష్, టి.డి.పి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బి. సి నాయకులు గౌనికాడి యాదయ్య బి.ఆర్.ఎస్ నాయకుడు బొడ్డుపల్లి సతీష్, సూగూరు రాము, రామచంద్రయ్య, మైనార్టీ నాయకులు పాష, వార్డు సభ్యులు శివకుమార్, మారం శ్రీకృష్ణ, వెంకట్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, నిత్యానంద రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సుభాన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హెూదా యోధ.!!

**అమరావతి, ఉదయం న్యూస్**



రాజకీయాల్లో ఎలాంటి హెూదాలు వచ్చినా సంపాదించుకున్నా అది ప్రజలు ఇచ్చేవే. ప్రజలతో సంబంధం లేకుండా ఏదీ రాదు, ఈ విషయం రాజకీయ నేతలు అందరికీ తెలుసు. కానీ కొంత మంది విపరీత వ్యక్తులు ఉంటారు. తనకు హెూదా జన్మహక్కు అనుకుంటూ ఉంటారు. తనకు ఇవ్వాల్సిందేనని పట్టుబడుతూంటారు. లేకపోతే ప్రజలు ఇచ్చిన బాధ్యతల్ని కూడా నిర్వర్తించనని అలుగుతూంటారు. ఇలాంటి రాజకీయ నేతల్ని చూసి నవ్వావో. ఏడవాలో ఆయనకు ఓటు వేసిన వారే ఆలోచించుకోవాల్సిన పరిస్థితులు కల్పిస్తూ ఉంటారు. ఏపీలో ఇప్పుడు అదే జరుగుతోంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు ప్రతిపక్ష హెూదా ఇవ్వడం లేదని అలిగి అసెంబ్లీకి రావడం మానేశారు. హెూదా ఉంటేనే తనకు సీఎంతో సమానంగా మాట్లాడే అవకాశం వస్తుందని, అలా అయితేనే తనకు ప్రోటోకాల్ వస్తుందని అలాంటి ప్రోటోకాల్ ఉంటేనే తాను సభకు వస్తానని మంకు పట్టు పడుతున్నారు. తనకు హెూదా ఇవ్వాల్సిందే అని హైకోర్టులో పిటిషన్ వేశారు. చేయాల్సినంత రచ్చ చేస్తున్నారు. ఆయన పోరాటం వచ్చే ఐదు సంవత్సరాలూ కొనసాగేలా ఉంది. అందుకే హెూదా యోధ అని పాత బోర్డును తీసి ఆయన ఇంటికి తగిలిస్తున్నారు ఫ్యాన్స్. ఆయన పేరు ముందు చేరుస్తున్నారు. హెూదా యోధ జగన్ అని అంటున్నారు. గతంలో ప్రత్యేక హెూదా కోసం పోరాడుతున్నట్లు గా ఫేక్ పోరాటాలు చేశారు. ఆ పోరాటాలకు మెచ్చి ఆయన అభిమానులు, సోషల్ మీడియా కార్యకర్తలు హెూదా యోధ అనే బిరుదు ఇచ్చారు. ఆ యోధుడు. కేంద్రంలో ఎల్లయ్య, పుల్లయ్య ఉన్నా సరే తాను మెడలు వంచి ప్రత్యేకహెూదా తీసుకు వస్తానని చాలెంజ్ చేశారు. అబ్బో ఇంత పెద్ద యోధుడా అనుకుని జనం ఓట్లేశారు. ఐదు సంవత్సరాల పాటు ఆయన ప్రత్యేక హెూదా అడిగిందిలేదు, పెట్టిందిలేదు, అందుకే ఆ బిరుదు నిర్వీర్యం అయిపోయింది. కానీ ఇప్పుడు మళ్లీ వాడుకునే అవకాశం ప్రజలు ఇచ్చారు. ప్రత్యేక హెూదా కోసం పెట్టుకున్న హెూదా యోధ బిరుదు ఎలాగూ పనికి రాలేదు కాబట్టి, కనీసం వ్యక్తిగత హెూదా అయినా తెచ్చుకో అని ప్రజలు ఈ టాస్క్ ఇచ్చారు. ఇప్పుడు ఆయనకు ఇదే టాస్క్. తనకు ప్రతిపక్ష హెూదాను సాధించడమే జగన్ మోహన్ రెడ్డికి ముందున్న టాస్క్. అందుకే హెూదా యోధగా మారి తన ప్రయత్నాలు తాను చేసుకుంటున్నారు. నాడు రాష్ట్రం కోసం అని చెప్పుకున్నారు. నేడు తన కోసం అని చెప్పుకోవాల్సిన స్థితికి పడిపోయారు. ఓ రాజకీయ నాయకుడి పతనం ఇంత విజిబుల్‌గా ఉండటం ఇటీవలి కాలంలో ఇదే పతనం.

ప్రజలివ్వని హెూదా కోసం పోరాడుతున్న హెూదా యోధ!


మాట్లాడితే నలభై శాతం ఓట్లు వచ్చాయని చెబుతూ జగన్ మోహన్ రెడ్డి స్వయం తృప్తి పొందుతూ ఉంటారు. నిజానికి ఆయనకు వచ్చిన ఓట్ల పర్సంటేజీ నలభై శాతం తాకలేదు. 39 శాతానికి అటూ ఇటూ గానే ఉన్నాయి. కానీ తన వరకూ వస్తే రౌండ్ ఫిగర్ చేసేసుకుంటారు. అదే తన పథకాల అమలు శాతం గురించి చెప్పమంటే 99.97 శాతం అంటారు. ఇదేం లెక్కో ఎవరికీ అర్థం కాదు. కానీ అంత ఖచ్చితంగా చెబుతున్నాడంటే, లెక్కలేసుకుని వచ్చి ఉంటాడని పిచ్చి జనం నమ్ముతారని ఆయన అనుకుంటారు. ఐదు సంవత్సరాల పాటు చేసిన ఇలాంటి గారడీల కారణంగానే ఆయనకు ఎలాంటి హెూదా ఇవ్వాలో ప్రజలు అలాంటి హెూదా ఇచ్చారు. భారత ప్రజాస్వామ్యంలో అధికార పార్టీ.. ఆ పార్టీతో కలిసి పోటీ చేసిన పార్టీలు తప్ప.. మిగతా అన్ని పార్టీలు ప్రతిపక్ష పార్టీలే. కానీ కనీసం పది శాతం సీట్లు ఉన్న. పార్టీకే ప్రధాన ప్రతిపక్ష పార్టీ అనే హెూదా లభిస్తుంది. ఆ ప్రతిపక్ష నేతకు కేబినెట్ హెూదాతో పాటు కొంత ప్రోటోకాల్ లభిస్తుంది. ఆ పది శాతం సీట్లను కూడా సాధించుకోలేని పార్టీ కూడా ప్రతిపక్షమే. కానీ అసెంబ్లీ ప్రధాన ప్రతిపక్షం అనే గుర్తింపు మాత్రమే ఇవ్వదు. దాని వల్ల ప్రోటోకాల్ మాత్రమే రాదు. కానీ మిగతా అంతా సేమ్ టు సేమ్. కానీ ఈ జగన్ రెడ్డి తనకు ప్రోటోకాల్ కోసమే ఈ హెూదా కోసం పోరాడుతున్నారు. ప్రజల కోసం పోరాడటానికే ఈ హెూదా కావాలంటూ ఆయన మాటలు చెబుతున్నారు. ప్రశ్నించడానికి కూడా హెూదా కావాలని లేకపోతే అసలు అసెంబ్లీకే రానని అంటున్న ఆయన తీరు .. నిజంగా రాజకీయ నాయకుడు అనిపించుకోవాలని అనుకునేవాళ్లకు చాలా పాఠాలు నేర్పుతాయి. జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లుగా అసెంబ్లీలో వైసీపీ తప్ప మరో ప్రతిపక్ష పార్టీ లేదు. నిజమే ప్రతిపక్షం కాదని ఎవరూ అనడం లేదు. వైసీపీ వాళ్లే అంటున్నారు. తాము బీజేపీకి పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటున్నాం కాబట్టి తాము కూడా అధికూడా అధికార పక్షం అని ప్రజలు అనుకుంటారేమోనని, తాము ప్రతిపక్షం అని అధికారికంగా ధృవీకరిస్తే. మొహం మీద ముద్ర వేయించుకుని తిరుగుతామన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వైసీపీ అనేది ప్రతిపక్షమే. కాదని ఎవరన్నారు.

అసెంబ్లీకి వెళ్లడానికి భయం అసలు కారణం?

అసెంబ్లీకి కొన్ని రూల్స్ ఉంటాయి. ఎంత మంది సభ్యులు ఉంటే ఆ ప్రకారం సమయం కేటాయిస్తారు. ఉన్న సభ్యులకూ సమయం కేటాయించని దౌర్భాగ్యమైన రాజకీయంతో సభను నడిపించిన జగనే ఇప్పుడు తనకు ప్రతిపక్ష హెూదా ఇస్తే హక్కులు వస్తాయని వాదిస్తున్న వైఖరి చూసి విస్మయం చెందడం వైసీపీ నేతలకు ఉంటుంది. ఐదు సంవత్సరాల పాటు ఏపీ అసెంబ్లీలో ఏం జరిగింది? టీడీపీకి ఉన్న 23 మంది సభ్యుల్లో నలుగురిని లాగేసుకున్నారు. రాజీనామా చేయించే తీసుకుంటానని చేసిన అసెంబ్లీలో చెప్పి మాటతప్పారు. చంద్రబాబు ప్రతిపక్ష హెూదాను తీసేయడానికి చేయని ప్రయత్నం లేదు. మరో నలుగురు, ఐదుగుర్ని లాగేస్తే ఇంటి ముందు ఉన్న పోలీస్ సెంట్రీ పోస్టు కూడా తీసేస్తామని కొడాలి నాని అనే పేరు మోసిన రాజకీయ నేత ప్రకటించారు. స్వయంగా జగన్ కూడా, అదే చెప్పారు. మరో నలుగురు ఎమ్మెల్యేలను లాగేస్తే ప్రతిపక్ష హెూదా ఉండదన్నారు. ఇప్పుడు ప్రజలే ఆ ప్రతిపక్ష నేత హెూదా అనేది లేకుండా జగన్‌కు పీకేశారు. అయినా ప్రజాభిప్రాయాన్ని ఆయన గౌరవించడం లేదు. ప్రజలకే తెలియదని తనకు నలభై శాతం ఓట్లేశారన్న వితండవాదనతో తెరపైకి వచ్చి నాట్యమాడుతున్నారు. చంద్రబాబుకో రాజ్యాంగం జగన్ కో రాజ్యాంగం ఉండదని వైసీపీ నేతలకూ తెలుసు. అందుకే ఆయన పిచ్చిని భరించ గలిగేవాళ్లే పక్కన ఉంటున్నారు. మిగతా అంతా సైలెంటుగా ఉంటున్నారు.

## శ్రీలంకమల అటవీ ప్రాంతంలో 12 శాసనాల నకళ్ళు తయారీ....!

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు సమీపంలోని శ్రీలంకమల అటవీ ప్రాంతంలో భారత పురావస్తు సర్వేక్షణ బృందం శుక్రవారం 12 శాసనాల నకళ్ళు తయారు చేసింది. భారతీయ పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్ కానిపాడు మునిరత్నం రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మా బృందం రిజర్వుడు అటవీ ప్రాంతంలో పర్యటించటం ఇది మొదటిసారి అని తెలిపారు. క్రీస్తు శకం నాలుగో శతాబ్ద%శీ% నుంచి 8వ శతాబ్దం వరకు ఉన్న ఈ శాసనాలను ఇటీవల శ్రీలంకమల అభయారణ్యం అటవీ శాఖ అధికారి బి.కళావతి కనుగొన్నారన్నారు. ఆమె ఈ విషయాలను భారత పురావస్తు దృష్టికి తీసుకెళ్లగా మా బృందం బృంద%శీ% పర్యటించిందన్నారు . ఈ పర్యటనలో భాగంగా కళావతి కనుక్కున్న శాసనాలను మా బృందం పరిశీలించి వాటి నక్కళ్ళు లు తయారు చేసి భద్రపరి పరిచేందుకు సిద్ధం చేసుకున్నామని చెప్పారు. ఈ శాసనాలు దక్షిణ భారత దేశ చరిత్ర, సంస్కృతి, పాలన, భాష ను అర్థం చేసుకోవడానికి ఎంతో సహకరిస్తాయని వివరించారు. యంగ్ ఫారెస్ట్ అధికారి కళావతి కృషి శ్లాఘనీయమైనదని ఆయన కొనియాడారు. ఇలాంటి పర్యటనలు భవిష్యత్తు పురావస్తు పరిశోధనలకు ప్రేరణ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ బృంద పర్యటనకు అనుమతినిచ్చిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు మునిరత్నం రెడ్డి అభినందనలు తెలిపారు.

## కౌన్సిలర్ చిన్నకు ఘన సన్మానం.......

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



శుక్రవారం:- ఆదోని మున్సిపాలిటీ 18వ వార్డు ఎమ్ ఎమ్ కాలనీ కౌన్సిలర్ చిన్న ఆదోని దక్షిణ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ నా మీద నమ్మకము తో భారతీయ జనతాపార్టీ ఉపాధ్యక్షులుగా నియమించిన ఎమ్మెల్యే శ్రీ పివి పార్థసారథి అన్నగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, అలాగే మా వార్డుతో పాటుగా మా దక్షిణ మండలములో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేసి ఎమ్మెల్యే పార్థన్న ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తానని చిన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, చిన్న పెండేకల్లు సర్పంచ్ చిలక జయరాం, ధనాపురం సర్పంచ్ చంద్రశేఖర్,కల్లుపోతుల సురేష్, రంగన్న యాదవ్,గోనబావి మాజీ ఎంపిటిసి గోవిందు, రంగస్వామి,వెల్లాల మధుసూదనశర్మ, రాజా, మొదలైన వారు పాల్గొన్నారు....

## సిఎం శంకుస్థాపన చేయనున్న సమీకృత గురుకుల ,500 పడకల ఆసుపత్రికి మాజీ బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెట్టాలి

**ఉదయం న్యూస్ వనపర్తి**

సమీకృత గురుకులానికి జయరాములు యాదవ్ పేరు500 పడకల ఆసుపత్రికి డా.బాలకిష్టయ్య ముదిరాజ్ పేరు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి రాచాల యుగంధర్ గౌడ్ వినతిసిఎంతో మాట్లాడి మాజీ ఎమ్మెల్యేల పేర్లు పెడతామని ఎమ్మెల్యే స్పష్టమైన హామీఎమ్మెల్యే స్పందనపై బీసీ నాయకుల హర్షంమార్చి 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే శంకుస్థాపన చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మరియు 500 పడకల ఆసుపత్రికి దివంగత మాజీ ఎమ్మెల్యేలు మూలమాల్ల జయరాములు యాదవ్ మరియు డాక్టర్ ఎ.బాలకిష్టయ్య ముదిరాజ్ పేరు పెట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. మేరకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రితో మాట్లాడి వాటికి మాజీ బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెడతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సానుకూలంగా స్పందించడంతో బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటి పట్టాల కోసం నిరాహార దీక్షలు చేస్తున్న దీక్షా శిబిరాన్ని అధికారులు సందర్శించాలి.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయడంలో అధికారుల ఆలస్యం దేనికో.

ఎక్కడైతే గుడిసెలు వేసుకుని నివాసం ఉన్నారో వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలి.

డి హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగ వెంకటరమణ డిమాండ్..

గత ఎనిమిది నెలల కాలంగా బద్వేల్ మున్సిపాలిటీ చెన్నంపల్లె పొలం 1566లో గుడిసెలు వేసుకొని నివసించే వారందరికీ ఇంటి పట్టాలు మౌలిక సదుపాయాలు కలగజేసి వారిని ఆదుకోవాలని దళిత కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగే వెంకటరమణ ప్రభుత్వ అధికారులకు కోరాడు. శుక్రవారం నాడు చెన్నంపల్లి పొలం లో ఎనిమిది నెలల కాలంగా గుడిసెలు వేసుకొని నివాసముంటున్న వారిపై దాడులను అరికట్టాలని ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఎనిమిది రోజులుగా సిపిఐ బద్వేల్ రూల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.. ప్రజా అవసరాలను ప్రజలకు వెన్నుదన్నుగా అధికారులు ప్రజాప్రతినిధులు నిలబడి వాళ్ల సమస్యల పరిష్కారం కోసం మార్గాలను వెతకాలి గాని వాళ్లు గుడిసెలు వేసుకుని నివాసముంటే ఆ గుడిసెలను తొలగిస్తాం తీసేస్తాం కూలుచోస్తాం అని బెదిరింపు చర్యలు మానుకోవాలని ఆయన అధికారులకు సూచించాడు. ఇప్పటికైనా ప్రభుత్వ రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధులు దీక్షా శిబిరాన్ని సందర్శించి వారి న్యాయమైన కోరికలను తీర్చే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమారి దేవి స్వప్న సుబ్బారెడ్డి రాజశేఖర వెంకటేష్ ప్రసాద్ మరి 40 మంది గుడిసివాసులు పాల్గొన్నారు.

# ఎన్నికల రిటర్నింగ్

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల పరిశీలకులు బెన్హర్ మహేష్ దత్ ఎక్క, బుద్ధ ప్రకాష్ జ్యోతి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల బ్యాలెట్ బాక్సులు ఉంచిన స్ట్రాంగ్ రూమ్‌లకు శుక్రవారం తెల్లవారు జామున సీళ్లు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. గురువారం రాత్రి నుండి బ్యాలెట్ బాక్సులు రావడం మొదలైందని. శుక్రవారం తెల్లవారుజాము వరకు వివిధ జిల్లా ల కు సంబందించిన మొత్తం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూముకు చేర్చామని అన్నారు. ఎన్నికల అధికారుల కృషి, వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సహకరంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. మార్చ్ 3 నుండి జరిగే కౌంటింగ్ ప్రక్రియ సైతం సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరారు. గ్రాడ్యుయేట్, పట్టభద్రుల బ్యాలెట్ బాక్స్ లను వేర్వేరుగా భద్రపరిచడం జరిగిందని అన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం" వేడుకలు

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**





పత్తికొండ స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శశికళ ఆధ్వర్యంలో నేడు "జాతీయ విజ్ఞాన దినోత్సవం" వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట శ్రీ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈరోజు జరిగిన సైన్స్ డే లో అనేకమంది బాలికలు స్వయంగా తయారు చేసిన సైన్స్ మోడల్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని సైన్సు ఉపాధ్యాయులు అయిన పద్మజ ,ఆరాధన ,రాజశేఖర్, భారతి ,శారద మరియు బాలరాజు నిర్వహించారు. ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ విజ్ఞాన దినోత్సవాన్ని ఫిబ్రవరి 28వ తేదీన జరుపుకుంటారు. ఈరోజు సర్ సివి రామన్ గారు" రామన్ ఎఫెక్ట్ " కనిపెట్టారు. కాబట్టి ఈ రోజునే సైన్స్ డే గా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు

## రీసర్వేలో కూడా పాల్గొనని కేసీఆర్ ఫ్యామిలీ:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రీసర్వేలో కూడా పాల్గొనని కేసీఆర్ ఫ్యామిలీ
తెలంగాణ సర్కారుకు కేసీఆర్ ఫ్యామిలీ మరోసారి షాకిచ్చింది. కుల గణనలో పాల్గొనని వారికి తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 16 నుండి 28 వరకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. శుక్రవారం తో రెండో దఫా కులగణన సర్వే ముగిసింది. ఈ 12 రోజుల్లో కేవలం 15 వేల కుటుంబాలే సర్వేలో పాల్గొన్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే రీసర్వేలో కూడా కేసీఆర్ కుటుంబం పాల్గొనలేదని వారు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు పై విచారణ

**రాధా కిషన్‌రావు లాయర్ కీలక వాదనలు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఫోన్ ట్యాపింగ్ కేసుపై విచారణ రాధా కిషన్‌రావు లాయర్ కీలక వాదనలు
ఫోన్ ట్యాపింగ్ కేసుపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. తనపై నమోదైన ఎఫ్ ఐ ఆర్ కొట్టివేయాలంటూ రాధా కిషన్‌రావు పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో మరో ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు నడుస్తోందని రాధాకిషన్ రావు తరఫు న్యాయవాది వాదించారు. ఆ కేసులో రాధాకిషన్ బెయిల్‌పై బయటికి వచ్చారని చెప్పారు. అదే తరహా ఫిర్యాదుతో మరో కేసు నమోదు చేయడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని వాదించారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన చక్రధర్ గౌడ్ కాంగ్రెస్ నాయకుడని అతనిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని వాదనలు వినిపించారు.

## ప్రభుత్వ హామీల అమలకై మార్చి 10న చలో విజయవాడ జయప్రదం చేయండి... సిఐటియు

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఫిబ్రవరి 28**



అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ గత సార్వత్రిక ఎన్నికల ముందు సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో కై మార్చి 10వ తేదీన చలో విజయవాడ నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని మండలంలోని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి అశోక్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి ఎస్ జ్యోతిలక్ష్మి కోరారు శుక్రవారం నాడు అంగన్వాడి వర్కర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ కనీస వేతనాలు , రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పిఎఫ్, ఈఎస్ఐ,మౌలిక సదుపాయాలు, ఐసిడిఎస్ లో మరిన్ని సేవల కై రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె సందర్భంగా ప్రభుత్వం రాతపూర్వకైన హామీ ఇచ్చిందని అయితే వాటిని అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికే పలు దఫాలుగా అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చామని అయినా పరిష్కారం లభించనందున మార్చి 10వ తేదీన విజయవాడలో నిరసన కార్యక్రమం చేపడుతున్నామని ఈ కార్యక్రమాన్ని మండలంలోని అంగన్వాడీ వర్కర్స్ అందరూ జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ సరోజ ,ఎర్రమ్మ, రియాభి, భార్గవి,లక్ష్మీదేవి వెంకటలక్ష్మి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను నిరాశపరచిన బడ్జెట్..APTF

**%ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఉద్యోగులకు సంబంధించి న వేతన సవరణకు సంబంధించి ఎటువంటి నిధులు కేటాయించకపోవడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల్లో తీవ్ర నిరాశ నింపిందని ఆంధ్ర ప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ 257 జిల్లా గౌరవ సలహాదారు ఎస్ వెంకట ముని ఒక ప్రకటనలో తెలిపారు. 12వ వేతన సవరణకు సంబంధించి ఇప్పటికే రెండు సంవత్సరాలు ఆలస్యమైనప్పటికీ ఎన్నికల ముందు ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిన ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని అస్సలు పట్టించుకోకపోవడం అదేవిధంగా బకాయిలుగా ఉన్న కరువు భత్యం ఇప్పటివరకు ఒకటి కూడా చెల్లింపు చేయకపోవడం ఉద్యోగుల సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వం నికి గల నిర్లక్ష్యంనకు నిదర్శనమేనని నేటి బడ్జెట్లో వేతన సవరణకు ఎటువంటి కేటాయింపులు కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 30% మధ్యంతర భృతిని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధ్యాయులు ఉద్యోగులు తమ ఆర్థికపరమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ చేపడతారని తెలిపారు. ఎస్ వెంకట ముని, గౌరవ సలహాదారు %ఖ్రాుఖీ%257, తిరుపతి జిల్లా.

# రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించే బడ్జెట్

**ఉదయం న్యూస్**




సంక్షేమం, సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు కూటమి హామీలు అమలుకి మార్గ నిర్దేశనం చేసేలా బడ్జెట్ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2025–26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది. అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయి. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టింది. ఈ బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉంది. ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు పెరగడంతో పాటు, మూలధన వ్యయాన్ని రూ. 40,636 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయి. తద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాబడి పెంపుదలకు బాటలు వేసినట్లు అయింది. రూ. 3,22,359 కోట్లతో ప్రణాళికాబద్ధంగా రూపొందిన బడ్జెట్ ఇది. సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ లో కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వ విధానాన్ని తెలియజేస్తుంది.
ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరపడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. ఇప్పటికే అందిస్తున్న పింఛన్ల పెంపుదల, దీపం 2 పథకాలకు నిధుల కేటాయింపుతోపాటు మిగిలిన సూపర్ సిక్స్ పథకాల హామీలను తప్పకుండా నెరవేరుస్తామని బడ్జెట్ కేటాయింపుల ద్వారా నిరూపించుకున్నాం. 'తల్లికి వందనం' పథకాన్ని ఈ ఏడాది మే నుంచి అమలు చేసేందుకు రూ. 9,407 కోట్లను కేటాయించారం అన్నదాతలకు భరోసానిచ్చేలా ఏడాదికి రూ. 20 వేలు ప్రతి రైతుకు సాయం అందేలా 'అన్నదాత సుఖీభవ' పథకానికి ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. సాగు నీటి రంగానికి రూ. 18,019 కోట్లు కేటాయింపులు శుభపరిణామం.
పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్ముడి వాక్కు అనుసారం గ్రామీణాభివృద్ధికి రూ. 18,890 కోట్ల భారీ కేటాయింపులు ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకుంటాయి. నిధుల లేమి అనేదే లేకుండా గ్రామాల్లో అభివృద్ధి ఊపందుకోవడానికి ఈ బడ్జెట్ బాటలు వేస్తుంది. గ్రామాలకు కావల్సిన వసతులు, సౌకర్యాల కల్పనకు ఈ కేటాయింపులు దోహదం చేస్తాయి. జల్ జీవన్ మిషన్ పథకానికి బడ్జెట్ లో ప్రాధాన్యం దక్కడం సంతోషంగా ఉంది. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కు రాష్ట్ర వాటా కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. వచ్చిన నిధులను ప్రణాళిక లేకుండా ఇష్టానుసారం వ్యయం చేశారు. జల్ జీవన్ మిషన్ ను కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2028 వరకు గడువు పొడిగించడం మన రాష్ట్రానికి ప్రయోజనకరమైన విషయం. వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని వ్యవసాయ బడ్జెట్ కేటాయింపులు చెబుతున్నాయి. ఆక్వా రైతులకి విద్యుత్ యూనిట్ ధరను రూ. 1.50పై. చేయడం హర్షణీయం.
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పురోభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయింపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇతోధిక సహకారం అందిస్తోంది. జల్ జీవన్ మిషన్ పథకం పొడిగింపు ద్వారా మన రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇస్తూ మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటు ఇస్తున్నారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.
రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, శాఖలకు తగిన కేటాయింపులు, సంక్షేమ ఫలాలపై తగిన దూరదృష్టితో ముందుకు వెళ్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారికి, రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ అచ్చెన్నాయుడు గారికి, ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు ఈ సందర్భంగా అభినందనలు.
(పవన్ కళ్యాణ్)ఉప ముఖ్యమంత్రి

## ఏపీ బడ్జెట్ ప్రజాహిత బడ్జెట్: పురంధేశ్వరి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఏపీ బడ్జెట్ ప్రజాహిత బడ్జెట్ పురంధేశ్వరిఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాహిత బడ్జెట్ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలో పురంధేశ్వరి మాట్లాడుతూ. మచ్చలేని పార్టీ బీజేపీ అని చెప్పగలం. గతంలో స్కాముల ప్రభుత్వాలను చూశాం ఇప్పుడు స్కీముల ప్రభుత్వాన్ని చూస్తున్నాం. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించినా కూడా బీజేపీకి 52 శాతం ఓట్లు వస్తాయని ఓ సర్వేలో తేలింది అని అన్నారు.

## జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష సేవలు పదిమందికి

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆదర్శమని అఖిలభారత రజక సంఘం నంద్యాల జిల్లా నాయకుడు నాగేంద్ర పేర్కొన్నారు. ఈరోజు ఆళ్లగడ్డ పట్టణంలోని జాయింట్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో అఖిలభారత రజక సంఘం నాయకుడు నాగేంద్ర కమిటీ సభ్యులు రమణ తదితరులతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాళ్ళ భాష ను మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బోకే అందజేసి పూల మాలలు వేసి దుశ్శాలువాతో సన్మానించారు. బీరువాల భాష చేస్తున్న సేవా కార్యక్రమాలు తమను ఎంతగానో ఆకర్షిస్తున్నాయని కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారంలో తనదైన శైలిని ప్రదర్శిస్తున్నారని ఇలాంటి నాయకులు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని అఖిలభారత రజక సంఘం నాయకుడు నాగేంద్ర అన్నారు. రానున్న రోజుల్లో తమ రజక సంఘం సభ్యులు జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులతో కలిసి సంయుక్తంగా సమస్యలపై పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## శాస్త్రీయ సమాజ స్థాపనతోనే వికసిత భారత్

**రాయచోటి, ఫిబ్రవరి 28: (ఉదయం ప్రతినిధి)**




శాస్త్రీయ సమాజ స్థాపనతో వికసిత భారత్ సాధ్యమవుతుందని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి అన్నారు.
ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పరిశోధనలతో శాస్త్రీయ సమాజాన్ని స్థాపించవచ్చని తద్వారా వికసితభారత్ ఆవిష్కృతమవుతుందని అన్నారు. విద్యార్థి దశ నుండే పరిశోధనల వైపు అడుగులు వేయాలన్నారు. విద్యార్థి తాను ఎంచుకున్న రంగానికి సంబంధించిన నైపుణ్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు. శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఈ యువత సాధికారత సాధించవచ్చు అన్నారు. తద్వారా 2047కు వికసితభారత్ సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శంకరయ్య మాట్లాడుతూ మన పాఠశాలలో ఉన్న వివిధ ప్రయోగశాలలను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే విద్యార్థుల జీవితం ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్, వకృత్వం పోటీలను నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రామయ్య, రవిశంకర్, ఉమాదేవి, రెడ్డయ్య రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.వికసిత్ భారత్ పై మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశం పల్లె ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ విద్యాసామగ్రి పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతాయని, విద్యార్థులందరూ ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు. క్రమశిక్షణ తో కూడిన విద్య తోనే భవిష్యత్తు లో ఉన్నత స్థానానికి చేరుకుంటారన్నారు. బాగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకు రావాలన్నారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు విజయ కుమార్ ను తోటి ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రక్తపోటును నియంత్రించే పనస పండు...

**ఉదయం న్యూస్**



నేటి పోటీ ప్రపంచంలో చిన్న పిల్లల నుంచి ఉద్యోగులు,గృహిణులు తేడా లేకుండా అందరూ పరుగులు తీస్తూ కాలంతో పోటీ పడుతున్నారు. దీని ఫలితం అందరికీరక్తపోటు (బ్లడ్ ప్రెసర్ – బీపీ). ఒక్క సారి ఇది శరీరంలోకి వచ్చినట్లైతే జీవితకాలమంతా వదలదు. అయితే పనస పండు తినడం వల్ల కొంత మేరకు రక్తపోటు కంట్రోల్ అవుతుందని వైద్యులు తెలుపుతున్నారు.పసన పండులో పొటాషియం సమృద్ధిగా లభిస్తుందని, పొటాషియం రక్త ప్రవాహ వేగాన్ని తగ్గిస్తుందని, తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుందని పేర్కొంటున్నారు. రోజు పనస పండును తిన్నట్లైతే ఫలితం కనిపిస్తుందని తెలుపుతున్నారు.

## పోసాని కృష్ణ మురళి అరెస్ట్ పై వైసిపీ నేతలు మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది....

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



పోసాని అరెస్ట్ అక్రమం అని మాట్లాడుతున్న మాజీ సిఎం జగన్, వైసిపీ నేతలు సిగ్గుపడాలని తల్లి ని చెల్లిని అని చూడకుండా ప్రతి ఒక్కరిని అసభ్య పదజాలం తో మాట్లాడిన వైసిపీ నేతలపై చట్టపరమైన చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. అధికారం ఉందని సోషల్ మీడియా లో ఫోటో లు మార్ఫింగ్ చేసిన ఘనత వైసిపీ తీవ్ర వాదులకు ఉందన్న మాటలో ఎటువంటి సందేహం లేదన్నారు. సొంత చెల్లెళ్ళ పై అసభ్య పోస్టులు పెట్టించిన జగన్ కూటమి ప్రభుత్వం గురుంచి మాట్లాడే నైతిక అర్హత లేదని మండిపడ్డారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలు మనశాంతి గా బ్రతుకుతున్నరన్నారు. గత ప్రభుత్వం లో దాడులకు తెగబడే సంస్కృతి నుంచి ప్రజలు బయటికి రావాలనే కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. రానున్న 15 ఏళ్ళు కూటమి ప్రభుత్వం అధికారం లో ఉండటం ఖాయమన్నారు.

## సైన్స్ దినోత్సవ వేడుకలు

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



భారతీయ ప్రముఖ సైంటిస్ట్ సర్ సివి రామన్ జ్ఞాపకార్థంగా మనం సైన్స్ డే సంబరాలను చేరుకుంటున్నామని తిరుపతి రూరల్ ఎంఈఓ రఫీ పేర్కొన్నారు.
తిరుపతి రూరల్ తిరుచానూరు వద్ద గల చైతన్య పురం లోని ఆర్ సి ఆర్ స్కూల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తిరుపతి రూరల్ ఎంఈఓ రఫీ హాజరయ్యారు. సందర్భంగా ఎంఈఓ రఫీ మాట్లాడుతూ చిన్ననాటి నుండి పిల్లలు సైన్స్ గొప్పతనాన్ని గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సైన్స్ గొప్పతనాన్ని గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టను పరిశీలించి వారిని అభినందించారు.

# అమరావతి ప్రాంతంలో భక్తులకు టీటీడీ శుభవార్త..

టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. అమరావతి ప్రాంతవాసులకు అద్భుతమైన అవకాశం కల్పించింది. వచ్చే నెల 14న అమరావతిలో శ్రీనివాస కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు టీటీడీ ఈవో జే శ్యామలరావు తెలిపారు. ఈ క్రమంలో ఈవో టీటీడీ అధికారులతో సమీక్షనిర్వహించారు. మరో రెండు వారాల సమయం మాత్రమే ఉండటంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ శ్రీనివాస కళ్యాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా హాజరవుతారని ఈవో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంత ప్రజలకు టీటీడీ తీపికబురు చెప్పింది. వచ్చే నెల (మార్చి) 14న శ్రీనివాస కళ్యాణాన్ని నిర్వహిస్తున్నామని టీటీడీ ఈవో జే శ్యామల రావు తెలిపారు. టీటీడీ పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మంలతో కలసి ఈవో కీలక సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర రాజధాని అమరావతి సమీపంలోని వెంకటపాలెంలో కొలువై ఉన్న టీటీడీ శ్రీవేంకటేశ్వర ఆలయం ప్రాంగణంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శ్రీనివాస కళ్యాణాన్ని చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు గడువులోపు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు జే శ్యామలరావు. రెండు వారాలు గడువు ఉండడంతో టీటీడీ అధికారులు క్షేత్రస్థాయిలో శాఖల వారీగా పనులు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీనివాస కళ్యాణానికి హాజరవుతారని.. ఈ మేరకు అవసరమైన భద్రత, భక్తులకు క్యూలైన్లు, కళ్యాణం రోజున భక్తులు వీక్షించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అమరావతి పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు వీలుగా సంబంధిత జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కళా బృందాలు, ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు, అన్నప్రసాదాలు పంపిణీ ఏర్పాట్లు చేయాలని కోరారు. అమరావతి ప్రాంతంలో శ్రీనివాస కళ్యాణానికి భారీగా భక్తులు తరలివస్తారనే అంచనాలతో ఏర్పాట్లు చేస్తున్నారు.



బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మరోవైపు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ ఆవరణలో చలువపందిళ్లు ఏర్పాటుచేసి అందంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. భక్తులకు ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, విద్యుద్దీపాలంకరణలు చేపట్టారు. ఇవాళ ధ్వజారోహణంతో శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. ఉదయం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఉదయం 9.45 %-% 10.10 గంటల మధ్య మేష లగ్నములో ధ్వజారోహణం, రాత్రి 7 నుంచి 8 గంటల వరకు పెద్దశేష వాహనం నిర్వహించారు.

ప్రతి రోజు ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, రాత్రి 7 నుంచి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు ఇలా ఉన్నాయి.. 26-02-2025 ధ్వజారోహణం(మేష లగ్నం) పెద్దశేష వాహనం.. 27-02-2025 చిన్నశేష వాహనం హంస వాహనం.. 28-02-2025 సింహ వాహనం ముత్యపుపందిరి వాహనం. 01-03-2025 కల్పవృక్ష వాహనం సర్వభూపాల వాహనం.. 02-03-2025 పల్లకీ ఉత్సవం(మోహినీ అవతారం) గరుడ వాహనం. 03-03-2025 హనుమంత వాహనం గజ వాహనం.. 04-03-2025 సూర్యప్రభ వాహనం చంద్రప్రభ వాహనం. 05-03-2025 రథోత్సవం అశ్వవాహనం.. 06-03-2025 చక్రస్నానం ధ్వజావరోహణం ఉంటుంది. మార్చి 7న మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది.

# మందుబాబులకు కోర్టు సరికొత్త శిక్ష..



బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, మద్యపానం నిషిద్ధం.. అతిక్రమిస్తే చట్టప్రకారం శిక్షార్హులు. ఇలాంటి బోర్డులు మనకు నిత్యం కనిపిస్తూనే ఉంటాయి. అయితే ఇలాంటి హెచ్చరికలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రవర్తిస్తుంటారు కొంతమంది. బహిరంగ ప్రదేశాల్లోనే మద్యం తాగడం.. అంతటితో ఊరుకోకుండా మద్యం తాగి వాహనాలను నడపడం చేస్తుంటారు. ఇలాంటివారిలో మార్పు తెచ్చేందుకు నంద్యాల జిల్లా బనగానపల్లె కోర్టు సరికొత్త శిక్ష విధించింది. బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు విధించిన ఈ శిక్షను స్థానికులు అభినందిస్తున్నారు.

మందు బాబులలో పరివర్తన తెచ్చేందుకు ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతుంటాయి. మందు మానండ్రా అంటూ ఇంట్లో కుటుంబసభ్యులు కూడా చెవిలో ఇల్లు కట్టుకుని మరీ పోరు పెడుతుంటారు. అయినప్పటికీ మందుబాబులు మారితేనా.. చుక్క కనిపించిందా, గొంతులో పడాల్సిందే అనేంతలా తాగుడుకు బానిసగా మారిపోతుంటారు. అయితే అలాంటి మందుబాబులలో పరివర్తన తెచ్చేందుకు నంద్యాల కోర్టు వినూత్న శిక్ష విధించింది. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ దొరికిన నంద్యాల జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన 47 మంది మందుబాబులను గత సోమవారం పోలీసులు బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ముందు హాజరుపరిచారు. అయితే వీరికి విధించే శిక్షలు వారిలో మార్పు తెచ్చేలా ఉండాలనే ఉద్దేశంతో న్యాయమూర్తి సరికొత్త శిక్ష విధించారు.

మద్యం తాగితే ఎలాంటి అనర్థాలు జరుగుతాయనే దానిపై వారితోనే అవగాహన కల్పించాలని నిర్ణయించారు. అందులో భాగంగా మద్యం అనర్థాలు, రహదారి నిబంధనలపై మందుబాబులతో అవగాహన కల్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఈ 47 మంది మందుబాబుల చేతికి ప్లకార్డులు అందించిన పోలీసులు.. ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో వీరిని నిల్చోబెడుతున్నారు. ఈ రకంగా మద్యం అనర్థాలు, రోడ్డు నిబంధనలపై వారితో అవగాహన కల్పిస్తున్నారు. కోర్టు తీసుకున్న నిర్ణయంపై స్థానికులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో మరోసారి బహిరంగంగా మద్యం తాగే ఆలోచన, మద్యం తాగి బండి నలిపే ప్రయత్నం చేయరని అభిప్రాయపడుతున్నారు. ఆ రకంగా మద్యం తాగేవారితోనే..మద్యానికి వ్యతిరేకంగా ప్రచారం చేయిస్తున్నారు నంద్యాల పోలీసులు.

**కర్నూలులో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు**

కర్నూలు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. మద్యం తాగి వాహనాలు నడపడాన్ని నిరోధించేందుకు ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మద్యం తాగి వాహనాలు నడపటం సహా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ 13 మంది పోలీసులకు చిక్కారు. వీరిని జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట పోలీసులు హాజరుపరిచారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు జరిమానా విధించిన కోర్టు.. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ దొరికిన వారికి వేయి రూపాయలు చొప్పున జరిమానా విధించింది.

## శ్రీకాళహస్తీశ్వరుడ్ని దర్శించుకున్న కన్నప్పటీమ్



శ్రీకాళహస్తిలోని వాయులింగేశ్వరుడిని సేవలో 'కన్నప్ప' టీమ్ పాల్గొంది. మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారిని మంచు మోహన్‌బాబు, మంచు విష్ణు సహా పలువురు సినీతారలు దర్శించుకున్నారు. ఏప్రిల్ 25న 'కన్నప్ప' సినిమా విడుదల కానుంది. ఇప్పటికే మంచు విష్ణు ప్రమోషన్ల జోరు పెంచారు. వరుసగా ఆలయాల సందర్శిస్తున్నారు. 'కన్నప్ప' సినిమా ఘనవిజయం సాధిస్తుందని నమ్మకంగా ఉంది మంచు ఫ్యామిలీ.

## గోదావరిలో మునిగి ఐదుగురు యువకులు మృతి

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లాలో మహాశివరాత్రి పర్వదినాన తీవ్ర విషాద ఘటన. ఉదయాన్నే గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లిన ఐదుగురు యువకులు చనిపోయారు. కొవ్వూరుకు సమీపంలోని తాళ్లపూడి మండలం తాడిపూడిలో ఈ ఘటన జరిగింది. ఇవాళ మహాశివరాత్రి కావడంతో బుధవారం ఉదయం ఐదుగురు యువకులు తాడిపూడి వద్ద గోదావరిలో స్నానాలు చేసేందుకు వెళ్లారు. వారంతా నీటిలో కొట్టుకుపోతూ యువకులు కేకలు వేయడంతో స్థానికులు వెంటనే స్పందించారు. గల్లంతైన వారిన కోసం వెతకగా మృతదేహాలు దొరికాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆరా తీశారు. గజ ఈతగాళ్ల సాయంతో మిగిలిన యువకుల కోసం గాలింపు చేపట్టారు. చనిపోయిన యువకులను తిరుమల శెట్టి పవన్, పడాల దుర్గా ప్రసాద్, అనిశెట్టి పవన్, గర్రె ఆకాష్, పడాల సాయిగా గుర్తించారు. యువకుల కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# వర్క్ ఫ్రం హోం చేసేవారికి సూపర్ న్యూస్..



ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వర్క్ ఫ్రం హోం చేస్తున్న ఉద్యోగుల వివరాలను సేకరిస్తోంది. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వర్క్ ఫ్రం హోం సర్వేను ప్రారంభించారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ సర్వే మొదలైంది.. ఉద్యోగులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నవారి వివరాలతో పాటుగా వారి అభిప్రాయాలను కూడా సేకరిస్తున్నారు. మార్చి 10 నాటికి ఈ సర్వే పూర్తికానుంది. ఈ సర్వే ఎందుకోసమంటే..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్క్ ఫ్రం హోం చేస్తున్నవారి వివరాలు సేకరిస్తోంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఓ సర్వేను చేపట్టింది.. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి వారి వివరాలు సేకరిస్తున్నారు. వచ్చే నెల 10 నాటికి సర్వే పూర్తి చేసి.. ఆ తర్వాత ప్రభుత్వం ఓ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని నిర్ణయించింది. ఈ సర్వేలో 'మీరు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారా?.. మీకున్న సమస్యలేంటి?.. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం కోరుకుంటున్నారు?' అంటూ వివరాలు ఆరా తీస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా ఈ సర్వేను చేస్తుండగా.. 18 నుంచి 50 ఏళ్లలోపు వయసు ఉండి.. ఆధునిక సాంకేతికపరమైన అంశాలపై అవగాహనతో పాటుగా తగిన విద్యార్హత కలిగిన వారికి వర్క్ ఫ్రం హోం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తోంది.. అందుకే ఈ సర్వే చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వర్క్ ఫ్రం హోం విధానాన్ని విస్తరిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ సంస్థల ద్వారా వర్క్ ఫ్రం హోమ్ చేస్తున్న వారికి మెరుగైన సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.. వారికి అవసరమైన బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ, దాని స్పీడ్, ఉద్యోగ నిర్వహణకు గదుల కొరత వంటి అంశాలను ఈ సర్వేలో తెలుసుకుంటున్నారు.

ఒకవేళ తగిన విద్యార్హత ఉండి.. వారు ఐటీ/ఐటీ ఈఎస్/ఇతర అనుబంధ సంస్థల్లో పని చేయడానికి ఆసక్తి తో ఉంటే వారి వివరాలు కూడా సర్వేలో తెలుసుకుంటున్నారు. వారు వర్క ఫ్రం హోం చేయడానికి అవసరమైన సదుపాయాలపై ఆరా తీస్తున్నారు. అలాగే వర్క్ ఫ్రం హోం సదుపాయం కల్పించేందుకు ప్రైవేట్ భవనాలు అందుబాటులో ఉన్నాయా? అని కూడా సర్వేలో తెలుసుకుంటున్నారు. ఒకవేళ ఒకే చోట ఎక్కువమంది వర్క్ ఫ్రం హోం చేసేందుకు సుముఖంగా ఉంటే వారి కోసం అదే ప్రాంతంలోఒక సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఒకే చోట 20 నుంచి 25 మంది వరకు పని చేసేలా సదుపాయాలు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ సర్వే పూర్తి చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వం వివిధ ఐటీ సంస్థల్ని సంప్రదించనుంది.

# ఆ జిల్లాలకు రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్లు..




ఏపీలో రిలయన్స్ ఇండస్ట్రీస్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. రూ.65 వేల కోట్ల పెట్టుబడితో 500 బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇక ఒప్పందంలో భాగంగా తొలి దశలో పల్నాడు, ప్రకాశం జిల్లాలలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో రిలయన్స్ సంస్థ ప్రతినిధులు మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు వేగవంతం చేయాలని రిలయన్స్ ప్రతినిధులను రవికుమార్ కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. తొలి దశలో భాగంగా పల్నాడు, ప్రకాశం జిల్లాలలో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో కంప్రెస్ట్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల ఏర్పాటు గురించి రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రతినిధులు మంగళవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌తో చర్చించారు. సచివాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఆర్ఐఎల్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కంప్రెస్ట్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటును వేగవంతం చేయాలని రిలయన్స్ ప్రతినిధులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. తొలి విడతలో భాగంగా ప్రకాశం, పల్నాడు జిల్లాల్లోని బంజరు భూముల్లో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వివరించారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు కోసం కావాల్సిన భూమిని అందించాలని రెవెన్యూశాఖ మంత్రిని కోరినట్లు గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ సంస్థ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. 65 వేల కోట్లు పెట్టుబడి పెట్టి 500 బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా రెండున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. తొలి దశలో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి, పల్నాడు జిల్లాలలో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ ద్వారా ఈ ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. కనిగిరిలో మొదటి ప్లాంటు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. కనిగిరిలో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాట కోసం 4000 ఎకరాల బంజరు భూమిని గుర్తించినట్లు తెలిసింది. ఈ నాలుగు వేల ఎకరాలను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు లీజుకు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం.

బీడు భూములు అధికంగా ఉన్న నేపథ్యంలో కనిగిరి ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు సమాచారం.ఈ బంజరు భూముల్లో ఒక రకమైన గడ్డిని పెంచి.. ఆ గడ్డి ద్వారా బయో గ్యాస్ ఉత్పత్తి చేయనున్నారు. బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కోసం సేకరించనున్న నాలుగు వేల ఎకరాల భూమిలో.. ప్రభుత్వ భూమికి అయితే ఎకరాకు ఏడాదికి 15 వేలు, ప్రైవేట్ భూమికి అయితే ఎకరాకు ఏడాదికి రూ.30వేలు చొప్పున కౌలు చెల్లించనున్నట్లు సమాచారం. వీలైనంత త్వరగా రైతులతో మాట్లాడి కౌలు ఒప్పందాలు పూర్తి చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు.

## ఏపీలో మహాశివరాత్రి సందడి.. ఆలయాల్లో భక్తుల రద్దీ



ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగిపోతున్నాయి. శ్రీకాళహస్తి, కోటప్పకొండ, పిఠాపురంతో పాటు అనేక ప్రాంతాల్లోని దేవాలయాల్లో భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. నరసరావుపేటలోని ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వరుని తొలిపూజతో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. కొలను నుంచి బిందె తీర్థం తీసుకొచ్చి కలశ పూజ నిర్వహించారు. బిందె తీర్థంతో తికొటేశ్వరునికి అభిషేకం నిర్వహించారు. అనంతరం త్రికోటేశ్వరునికి ప్రత్యేక అలంకరణ జరిగింది. మహాకుంభ మేళాకు వెళ్లలేని వారు త్రికోటేశ్వరుని అభిషేకించిన తీర్థం చల్లుకుంటే అంతటి పుణ్యఫలం వస్తుందని భక్తులు విశ్వసిస్తారు. దీంతో అభిషేకించిన నీళ్లు చల్లించుకోవటం కోసం భక్తులు ఎగబడ్డారు. తొలి పూజతో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభం కావడంతో భక్తులను త్రికోటేశ్వరుని దర్శనం కోసం అనుమతిస్తున్నారు.

తిరుపతిజిల్లాలోని ప్రముఖ వాయులింగక్షేత్రం శ్రీకాళహస్తి శివనామస్మరణలతో మారుమోగిపోతోంది. మహాశివరాత్రి పర్వదినం కావడంతో తెల్లవారుజామున 3గంటల నుంచే దర్శనానికి భక్తులు క్యూ కట్టారు. ఆలయ అధికారులు కూడా అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో భక్తజనం నిండిపోయింది.

## శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అపశ్రుతి..

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. లింగాలగట్టు పాతాళగంగ వద్ద పుణ్యస్నానానికి వచ్చి తండ్రీ కొడుకులు ప్రాణాలు కోల్పోయారు. శివదీక్ష విరమణ కోసం వచ్చిన తండ్రీ కొడుకులు.. నదిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. దీంతో వారి కుటుంబసభ్యులు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే అక్కడకు చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించారు. మరోవైపు తూర్పుగోదావరి జిల్లాలోనూ గోదావరి నదిలోకి దిగి ఐదుగురు యువకులు చనిపోయిన సంగతి తెలిసిందే.

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అపశృతి జరిగింది. శ్రీశైలం జలాశయం దిగువన ఉన్న పాతాళగంగలో పుణ్యస్నానానికి వచ్చి తండ్రీ కొడుకులు ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణ పరిధిలోని లింగాలగట్టు పాతాళగంగ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. చనిపోయిన వారు శివదీక్ష విరమణ కోసం వచ్చిన భక్తులుగా గుర్తించారు. మృతులు తెలంగాణకు చెందిన వారిగా గుర్తించారు. శివదీక్ష విరమణ కోసం వచ్చి ఇలా అర్ధాంతరంగా తనువు చాలించటంతో.. వారి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న సున్నిపెంట సీఐ చంద్రబాబు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. లింగాలగట్టు పాతాళగంగలో పుణ్యస్నానం కోసం వచ్చిన శివభక్తులు.. ఇలా చనిపోవడం తోటి భక్తులను కూడా కలిచి వేసింది.

మరోవైపు.. మహా శివరాత్రి సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలానికి భక్తులు భారీగా తరలివచ్చారు. మంగళవారం రాత్రి నుంచే శ్రీశైలానికి భక్తుల రాక మొదలైంది. శివనామస్మరణతో శ్రీశైలం మార్మోగిపోతోంది. పుణ్యస్నానాల కోసం వస్తున్న భక్తులతో పాతాళ గంగ స్నానఘట్టాల వద్ద రద్దీ పెరిగింది. బుధవారం తెల్లవారుజామున నుంచి దర్శనాలు కల్పిస్తున్నారు.. సాయంత్రం 4 వరకు భక్తులకు దర్శనాలు కల్పించనున్నారు. సాయంత్రం ప్రభోత్సవం, రాత్రి 7 గంటలకు నంది వాహన సేవ జరగనున్నాయి. రాత్రి 10 గంటల నుంచి పాగాలంకరణ చేయనున్నారు. పది నుంచి రాత్రి ఒంటి గంటా 30 నిమిషాల వరకూ మల్లికార్జున స్వామివారికి రుద్రాభిషేకం, బ్రహ్మోత్సవ కల్యాణం నిర్వహించనున్నారు.

మరోవైపు పాతాళగంగ వద్దకు పుణ్యస్నానాల కోసం వస్తున్న భక్తులు.. ఏర్పాట్లపై కాస్త అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ పైనుంచి జల్లు స్నానాలు ఏర్పాటు చేసేవారని.. ఈసారి అలాంటి సౌకర్యం కల్పించలేదని విమర్శిస్తున్నారు. దీంతో కిందకు కిందికి దిగి స్నానాలు ఆచరించాల్సి వస్తోందంటున్నారు. అలాగే రెండు స్నాన ఘాట్లు ఇరుకుగా ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువమంది సాన్నాలు చేసేందుకు అవకాశం లేకుండా ఉందని చెప్తున్నారు. కిందకు దిగాలంటే 78 మెట్లు దిగాలని చెప్తున్నారు. ఈ ఇబ్బందుల్లేకుండా గతంలో జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేసేవారని దీంతో ఎక్కువ మంది స్నానాలు చేసేందుకు వీలయ్యేదని చెప్తున్నారు. అలాగే క్యూలైన్లలోని వారికి పాలు, బిస్కెట్లు పంపిణీ చేయడం లేదని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు.

## లిఫ్ట్ ఇస్తానంటే కారెక్కిన స్కూల్ టీచరమ్మ..

స్కూల్‌లో విధులు ముగించుకుని రోడ్డుపైకి వచ్చిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయినులు.. ఇంతలో ఓ కారు వచ్చి వారి ముందు ఆగింది. లిఫ్ట్ ఇస్తామని చెప్పడంతో.. ఓ టీచర్ తనకు అర్జంట్ పని ఉందని చెప్పి కారు ఎక్కారు. అయితే కారు దిగిన తర్వాత చూసుకుంటే మైండ్ బ్లాంక్ అయ్యింది. ఆమె మెడలో బంగారు గొలుసు కనిపించలేదు.. వెంటనే వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్కూల్‌లో పనిచేసే టీచరమ్మ ఇంటికి వెళదామని రోడ్డుపైకి వచ్చారు. ఇంతలో అటుగా ఓ కారు వచ్చి ఆగింది.. లిఫ్ట్ ఇస్తామని చెప్పడంతో ఆమె కారెక్కారు. . ఆమె కారు ఎక్కగానే అక్కడి నుంచి బయల్దేరింది.. అయితే తీరా కారు దిగిన తర్వాత ఊహించని ట్విస్ట్ ఎదురైంది.. దెబ్బకు అవాక్కై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కడప జిల్లా బీ కోడూరు మండల పరిధిలోని కాసనగరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో క్రాఫ్ట్ ఉపాధ్యాయినిగా వరలక్ష్మి విధులు నిర్వహిస్తున్నారు. వరలక్ష్మి సోమవారం సాయంత్రం పాఠశాల ముగిసిన తర్వాత రోడ్డుపైకి వచ్చారు. ఆమెతో పాటు మరో నలుగురు ఉపాధ్యాయినులు కూడా ఉన్నారు.

ఉపాధ్యాయినులు అందరూ పోరుమామిళ్లకు వెళ్లేందుకు రోడ్డుపై బస్సుకోసం వేచి ఉన్నారు. ఈలోపు బద్వేలు వైపు నుంచి ఓ కారు అటువైపుగా వచ్చి అక్కడ ఆగింది.. లిఫ్ట్ ఇస్తామని అందులో ఉన్నవాళ్లు చెప్పారు. అయితే కారులో ఒకరికి మాత్రమే చోటు ఉందని లోపల ఉన్న మహిళలు హిందీలో చెప్పారు. దీంతో వరలక్ష్మి తనకు ఇంటి దగ్గర అర్జెంటుగా పనులు ఉన్నాయని తోటి ఉపాధ్యాయినులకు చెప్పి కారులో ఎక్కి వారితోపాటు వెళ్లారు. కారు కొంత దూరం వెళ్లిన తర్వాత ఐత్రంపేట సమీపంలో రాగానే కారు లోపల ఉన్న ముగ్గురు మహిళలు వరలక్ష్మిపై చేతులు వేశారు.

వరలక్ష్మికి కారులో ఉన్న ముగ్గురు మహిళల తీరుపై అనుమానం వచ్చింది.. వెంటనే తాను దిగుతానని కారు ఆపమని అడిగారు. కారు ఆగగానే ఆమె కిందకు దిగిన వెంటనే మెడలో నుంచి బంగారు పూసలు జారిపడ్డాయి. అయితే మెడలో ఉన్న బంగారు గొలుసు పోయిందని గుర్తించారు.. ఈలోపు కారు అక్కడి నుంచి వెళ్లిపోయింది. వరలక్ష్మి వెంటనే పోరుమామిళ్లకు వెళ్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు వెంటనే కారులో ఉన్న గుర్తుతెలియని వారికోసం గాలింపు చేపట్టారు. టీచర్ వరలక్ష్మిని సీఐ ప్రశ్నించారు.. కారులో ఎంతమంది ఉన్నారని ఆరా తీశారు. కారులో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నట్లు బాధితురాలు చెప్పారు. కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టామన్నారు పోలీసులు. అపరిచితుల వాహనాల్లో వెళ్లొద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# నువ్వే నా స్ఫూర్తి..





ప్రీతమ్ జుకల్కర్, సమంత మధ్య ఉండే రిలేషన్ అందరికీ తెలిసిందే. అసలు ప్రీతమ్ వల్లే సమంతకు విడాకులు అయ్యాయ్ అనే రూమర్లు కూడా వచ్చాయి. అయితే ప్రీతమ్ మాత్రం తాను సమంతను ఎప్పుడూ సోదరిభావంతోనే చూశానని, సోదరి అని పిలుస్తాను అంటూ చెప్పుకొచ్చాడు. ఇక సమంత నటిగా 15 ఏళ్లు కంప్లీట్ చేసుకున్న సందర్భంగా ప్రీతమ్ పోస్ట్ వేశాడు.

సమంత ఏ మాయ చేశావే సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. సమంత నటిగా మొదలు పెట్టి 15 ఏళ్లు అవుతోంది. ఈ పదిహేనేళ్ల కెరీర్ మీద సమంత స్టైలిస్ట్ ప్రీతమ్ జుకల్కర్ స్పందించాడు. సమంత, ప్రీతమ్ రిలేషన్ మీద ఒకప్పుడు దారుణమైన విమర్శలు వచ్చాయి. సమంత, నాగ చైతన్య విడిపోవడానికి కారణం కూడా ప్రీతమ్ అని అన్నారు. కానీ చివరకు ప్రీతమ్ నోరు విప్పాడు. నేను సమంతను అక్కా అని సంభోదిస్తాను.. ఈ విషయం చైతన్యకి కూడా తెలుసు.. ఆయన నోరు విప్పకపోవడం బాధగా అనిపించింది అంటూ ప్రీతమ్ నేషనల్ మీడియాతో ముచ్చటించిన సంగతి తెలిసిందే. తాజాగా సమంతపై ప్రీతమ్ పోస్ట్ వేశాడు. ఏ మాయ చేశావే రిలీజ్ అయి 15 ఏళ్లు అయిన సందర్భంగా.. నటిగా సమంతకు 15 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ప్రీతమ్ వేసిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. నువ్వెల్లప్పుడూ నాలో స్ఫూర్తినింపుతావ్.. కేవలం నాకు మాత్రమే కాదు.. చాలా మందికి స్ఫూర్తినిస్తుంటావ్.. నా లైఫ్, కెరీర్‌కు నువ్వే మూలస్థంభం.. నీ జర్నీలో నేను భాగమైనందుకు ఎంతో గర్విస్తుంటాను.. నీకు ఎంత రుణపడి ఉన్నానో.. మాటల్లో చెప్పలేను.. నువ్వింకా ఇలా ఎంతో సాధించాలి.. ఇంకెంతో ముందుకు వెళ్తుండాలని కోరుకుంటున్నాను అని ప్రీతమ్ పోస్ట్ వేశాడు.

ప్రీతమ్ ఒళ్లో కాళ్లు పెట్టుకుని సోఫాలో సమంత పడుకుని ఉన్న ఓ ఫోటో టాలీవుడ్‌ను, సోషల్ మీడియాను షేక్ చేసింది. అదే వీరిద్దరి మొదటి ఫోటో.. అందులో లవ్యూ అని కూడాపెట్టడం.. వారిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం గురించి రకరకాలుగా మాట్లాడుకున్నారు. అయితే కొంత సేపటికే ఆ ఫోటోను సమంత డిలీట్ చేసింది. కానీ అంతలోపే జరగాల్సిన నష్టం జరిగింది.



# ఆస్కార్ అవార్డ్ మీదే కన్నేసిందిగా!

టాలీవుడ్ హీరో నితిన్ బ్లాక్ బస్టర్ కొట్టి చాలా కాలమైంది. 'చెక్' 'మాస్ట్రో' 'మాచర్ల నియోజకవర్గం' 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర ఫెయిల్ అయ్యాయి. దీంతో ఈసారి ఎలాగైనా సక్సెస్ ట్రాక్ ఎక్కాలని గట్టిగా ఫిక్స్ అయిన నితిన్.. ఇప్పుడు శ్రీలీలతో కలిసి 'రాబిన్ హుడ్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నాడు. మార్చి నెలాఖరున ఈ సినిమా రిలీజ్ కానుంది. తాజాగా మేకర్స్ ఓ ఫన్నీ మేకింగ్ వీడియోని పంచుకున్నారు.

నితిన్, శ్రీలీల హీరో హీరోయిన్లుగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'రాబిన్ హుడ్'. 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' తర్వాత వీరిద్దరూ జంటగా నటిస్తున్న సినిమా ఇది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఇప్పటికే దాదాపుగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. మార్చి 28న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మహా శివరాత్రి సందర్భంగా చిత్ర యూనిట్ ఓ మేకింగ్ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసారు.

'రాబిన్‌హుడ్' తెరవెనుక ఉన్న జరిగిన సన్నివేశాలను చూపించే ఈ మేకింగ్ వీడియో ఆకట్టుకుంటోంది. ఎంతో ఉత్సాహంగా, సందడి వాతావరణంలో ఈ షూటింగ్ జరిగినట్లు తెలుస్తోంది. నటీనటులు, టెక్నిషియన్స్ మధ్య ఎలాంటి స్ట్రాంగ్ బాండింగ్ ఉందనేది కూడా ఈ వీడియోలో కనిపిస్తోంది. సెట్‌లో ఒకరు మీద ఒకరు జోకులు వేసుకుంటూ, ఎంజాయ్ చేస్తూ షూట్ చేసినట్లుగా అర్థమవుతోంది. ఈ సందర్భంగా "నాకు ఆస్కార్ రావాలి" అని శ్రీలీల ఫన్నీగా అనడమే కాదు.. మైక్ తీసుకొని పాట పాడటాన్ని కూడా మనం చూడొచ్చు. దీనికి నెటిజన్లు స్పందిస్తూ.. శ్రీలీల ఆస్కార్ అవార్డ్ మీదే కన్నేసిందిగా అంటూ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు.

అలానే "సాంగ్ చాలా బాగుంది, మిగిలింది ఏమీ లేదు" అంటూ శ్రీలీలను నితిన్ ఎగతాళి చేయడాన్ని.. బాతు డ్యాన్స్ అని కొరియోగ్రఫీపై కామెంట్స్ చేయడాన్ని ఈ వీడియోలో చూపించారు. "ఇది జస్ట్ బిగినింగ్ మాత్రమే అని.. థియేటర్లలో ఎంటర్టైనింగ్ అడ్వెంచర్ ప్రారంభం కావడానికి ఇంకా 30 రోజులు మాత్రమే ఉంది" అని మేకర్స్ పేర్కొన్నారు. ఓ యాక్షన్ అడ్వెంచర్ హీస్ట్ కామెడీగా 'రాబిన్‌హుడ్' సినిమా రూపొందుతోంది. ఇందులో నితిన్ ధనవంతులను దోచుకునే హనీసింగ్ గా కనిపిస్తే.. ధనవంతురా లైన యువతిగా శ్రీలీల కనిపించనుంది. ఇందులో రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్. మైమ్ గోపీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజర్ సినిమాపై ఇంట్రెస్ట్ కలిగించింది. దీనికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చారు. కోటి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఐదేళ్ల తర్వాత 'రాబిన్ హుడ్' ఎలాంటి సక్సెస్ సాధిస్తుందో చూడాలి.



# ఆయన రూపమే గుర్తుకు వస్తుంది



మంచు మోహన్ బాబు సమర్పణలో, ఆయన పెద్ద కొడుకు మంచు విష్ణు హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం 'కన్నప్ప'. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ ఎపిక్ హిస్టారికల్ డ్రామా ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ముంబైలో ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయ్ కుమార్ ను ఉద్దేశించి విష్ణు కీలక వ్యాఖ్యలు చేసారు. మంచు విష్ణు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కన్నప్ప'. ఇందులో రెబల్ స్టార్ ప్రభాస్ రుద్ర అనే పవర్ ఫుల్ పాత్రలో నటిస్తుండగా.. శివుడి పాత్రను బాలీవుడ్ యాక్టర్ అక్షయ్ కుమార్ పోషించాడు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై జనాల్లో ఆసక్తిని కలిగించింది. 'శివా శివా శంకరా' పాట బాగా వైరల్ అయింది. విష్ణు కెరీర్ కు కీలకమైన సినిమా కావడంతో తెలుగులోనే కాకుండా ఇతర భాషల్లోనూ దూకుడుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. తాజాగా ముంబైలో ఓ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయ్ కుమార్‌పై విష్ణు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

'కన్నప్ప' మూవీ హిందీ ఈవెంట్ కు మంచు విష్ణుతో పాటుగా అక్షయ్ కుమార్, సీనియర్ నటి మధుబాల హాజరయ్యారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ "అక్షయ్ కుమార్ తో ఇంతకముందు నాకు పర్సనల్ రిలేషన్ షిప్ లేదు. కానీ ఇలాంటి గొప్ప మనిషిని కలిసినందుకు నేను గ్రేట్ ఫుల్ గా ఫీల్ అవుతున్నా. ఒక యాక్టర్ గా నేను ఆయన ముందు చాలా చిన్నవాడిని. సెట్స్ లో నేను ఆయన్నుంచి చాలా నేర్చుకున్నాను. ఇండియాలోని సూపర్ స్టార్స్ లో ఆయనొకరు. క్రమశిక్షణ, సినిమా పట్ల ఉన్న అంకితభావమే అక్షయ్ ను సూపర్ స్టార్ ని చేశాయని అనుకుంటున్నాను" అని అన్నారు.

"ఈ తరంలో శివుడి గురించి ఎవరు ఆలోచించినా అక్షయ్ కుమార్ రూపమే ముందుగా గుర్తుకు వస్తుందని నేను కాన్ఫిడెంట్ గా చెబుతున్నా. ఆయన ఆ పాత్రను అంత అద్భుతంగా పోషించాడు" అని మంచు విష్ణు తెలిపారు. తాను మోహన్ బాబు కొడుకునని చెప్పడానికి గర్వపడతానని, ఆయన లేకపోతే తానొక యాక్టర్ అయ్యేవాడిని కాదని అన్నారు. తన తండ్రి కారణంగానే అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో నటించాడని చెప్పారు. కన్నప్ప సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ వంద శాతం వారి పాత్రలకు న్యాయం చేశారు.. మోహన్ లాల్, ప్రభాస్ అందరూ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారని విష్ణు చెప్పుకొచ్చారు.

'కన్నప్ప' ఆఫర్ ను రెండు సార్లు రిజెక్ట్ చేసినట్లు అక్షయ్ కుమార్ చెప్పారు. మోహన్ బాబు, విష్ణు తనకు ఎన్నోసార్లు కాల్ చేశారని, కానీ బిజీగా ఉండడంతో మాట్లాడలేకపోయానని చెప్పారు. అయితే ఇద్దరూ తన ఆఫీసుకు వచ్చి కలిసి మాట్లాడిన వెంటనే ఓకే చెప్పానని, విష్ణు మాటల్లో నిజాయతీ కనిపించిందని అక్షయ్ అన్నారు. మార్చి 1న అన్ని భాషల్లోనూ టీజర్ రిలీజ్ అవుతుందని ప్రకటించారు.

ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో 'కన్నప్ప' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో విష్ణు సరసన ప్రీతి ముకుందన్ హీరోయిన్ గా నటిస్తోంది. మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, శరత్ కుమార్, మంచు మెహన్ బాబు, దేవరాజ్ ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ లో మంచు విష్ణు భారీ బడ్జెట్ తో ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది.

# ఈ టాలెంట్ కూడా ఉందా?

హీరో రామ్ ప్రస్తుతం కెరీర్‌లో కాస్త వెనుక పడ్డాడనే చెప్పుకోవచ్చు. సరైన హిట్టు కొట్టి చాలా కాలమే అవుతుంది. మాస్ ఇమేజ్ కోసం పరితపిస్తూ ఇన్నేళ్లు కష్టపడ్డ రామ్.. ఇప్పుడు రూట్ మార్చినట్టుగా కనిపిస్తోంది. మహేష్ బాబు. పి దర్శకత్వంలో ఓ ఫీల్ గుడ్ రొమాంటిక్ మూవీని చేస్తున్నాడు. స్కంధ తరువాత రామ్ మీద ఎన్ని రకాల విమర్శలు వచ్చాయో అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు తనకు సూట్ అయ్యే కథలతో రామ్ రాబోతోన్నాడనిపిస్తోంది.

హీరో రామ్ ప్రస్తుతం రూట్ మార్చాడు. రామ్‌కి లేడీస్‌లో ఉన్న ఫాలోయింగ్ అందరికీ తెలిసిందే. చాక్లెట్ బాయ్ ఇమేజ్‌గా రామ్‌కి ఉన్న ఫాలోయింగ్‌కు భిన్నంగా ప్రయత్నాలు చేస్తూ వచ్చాడు. కెరీర్‌లో మాస్ ఇమేజ్ కోసం కూడా రామ్ ప్రయత్నించాడు. ఈ క్రమంలోనే బోయపాటి శ్రీనుతో కలిసి స్కంధ మూవీని చేశాడు. ఇది ట్రోలింగ్ మెటీరియల్‌గా మిగిలింది. అయితే పెట్టిన డబ్బులు కూడా వచ్చినట్టుగా తెలుస్తోంది. ఇక ఈ మూవీకి సీక్వెల్ ఉంటుందని అప్పట్లోనే ప్రకటించారు.

స్కంధ 2 వస్తుందా? లేదా? అన్నది పక్కన పెడితే.. ఇప్పుడు మాత్రం రామ్ పూర్తిగా మారిపోయాడు. కూల్ లుక్స్‌లో కనిపిస్తున్నాడు. ఓ పది, పదిహేనేళ్లు వెనక్కి వెళ్లినట్టుగా అనిపిస్తోంది. కాలేజ్, లవ్ అంటూ మళ్లీ వెనక్కి వెళ్లినట్టుగా ఉన్నాడు. ప్రస్తుతం రామ్ లుక్స్ చూస్తేనే మంచి రొమాంటిక్ లవ్ స్టోరీని చేస్తున్నాడని అర్థం అవుతోంది. రీసెంట్‌గానే పాలిటెక్నిక్ కాలేజ్‌లో షూట్ చేసిన సంగతి తెలిసిందే.



రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోనూ ఈ మూవీ షూటింగ్ జరుగుతోంది. రీసెంట్‌గా ఏపీ మినిస్టర్ కందుల దుర్గేశ్ కూడా రామ్‌ను మర్యాదపూర్వకంగా సెట్‌లో కలిశాడన్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీకి సంబంధించిన ఓ వార్త కూడా ఇప్పుడు చక్కర్లు కొడుతోంది. రామ్ ప్రస్తుతం తన పెన్ను కదిలించాడు. హీరోలు పాటలు పాడటం సహజంగా మారింది. కానీ హీరో పాటలు రాయడం అన్నిసార్లు కుదరదు. మరీ ముఖ్యంగా తెలుగులో అయితే ఇలాంటివి జరగదు.

ప్రస్తుతం రామ్.. తన కొత్త చిత్రానికి ఓ లవ్ సాంగ్‌ను రాశారట. ఈ మేరకు రామ్ కొత్త చిత్రానికి సంబంధించిన ఈ అప్డేట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. మరి రామ్ రాసిన ఆ లిరిక్స్, పాట ఎలా ఉంటుందో అని అంతా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రాని మైత్రీ మూవీస్ గ్రాండ్‌గా నిర్మిస్తోంది. ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్య శ్రీ నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం ఇదే ఏడాదిలో ఆడియెన్స్ ముందుకు రానుంది.

స్టార్ హీరో సూర్యని వివాహం చేసుకున్న నటి జ్యోతిక.. కోవిడ్ పాండమిక్ కి ముందు తన సెకండ్ ఇన్నింగ్స్ ను స్టార్ట్ చేసింది. ఓవైపు సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తోంది. హిందీ సినిమాల మీద ఫోకస్ పెట్టి, చెన్నై నుంచి ముంబైకి మకాం మార్చేసింది. ఇప్పటికే 'షైతాన్' చిత్రంతో మంచి విజయం సాధించింది. సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే జ్యోతిక.. 'డబ్బా కార్టెల్' ప్రమోషన్స్ లో భాగంగా కొన్ని ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. నెటిజన్లు పెట్టే కామెంట్స్ కి తనదైన శైలిలో సమాధానమిచ్చింది.

హీరో సూర్య భార్య, నటి జ్యోతిక గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. గతంలో తెలుగు తమిళంతో పాటు అన్ని ప్రధాన భాషల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో కింగ్ అక్కినేని నాగార్జునతో 'మాస్'.. మెగాస్టార్ చిరంజీవితో 'ఠాగూర్' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో హీరోయిన్ గా నటించింది. పెళ్లి తర్వాత కొన్నేళ్లు సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో అదరగొడుతోంది. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తోన్న జ్యో.. సోషల్ మీడియాలో నెటిజన్ల కామెంట్లకు రిప్లై ఇచ్చింది.

జ్యోతిక ప్రధాన పాత్రలో నటించిన 'డబ్బా కార్టెల్' వెబ్ మూవీ స్ట్రీమింగ్ కు రెడీ

# నెటిజన్ కొంటె కామెంట్..

అయింది. ప్రమోషన్స్ లో భాగంగా గత కొన్ని రోజులుగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఇందులో భాగంగా తన లేటెస్ట్ ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసింది. వీటిపై నెటిజన్లు రకరకాల కామెంట్స్ పెడుతున్నారు. "46 ఏళ్ళ వయసులోనూ 16 ఏళ్ళ అమ్మాయిలా కనిపిస్తున్నావ్" అంటూ ఆంధ్రప్రదేశ్ కి చెందిన ఓ అభిమాని కామెంట్ పెట్టాడు. దీనికి జ్యోతిక స్పందిస్తూ హార్ట్ సింబల్ ఎమోజీని పోస్ట్ చేసింది."గత 20 ఏళ్లలో ఇదే బెస్ట్ లుక్" అని మరొకరు కామెంట్ పెట్టగా.. వర్కౌట్ చేయడం, డైట్ ఫాలో అవ్వడం వల్లనే ఇది సాధ్యమైందని జ్యోతిక సమాధానమిచ్చింది. బ్యూటీ సీక్రెట్ ఏంటని ఇంకో నెటిజన్ కామెంట్ పెట్టగా.. ఎల్లప్పుడూ తనను తాను హ్యాపీగా ఉంచుకోవడమే దీనికి కారణమని చెప్పింది. తన భర్త సూర్య కంటే 'డ్రాగన్' హీరో ప్రదీప్ రంగనాథన్, విజయ్ బెటర్ అంటూ ఓ నెటిజన్ ట్రోల్ చేయగా.. ఫన్నీగా ఉందనే అర్థం వచ్చేలా స్మైలీ ఎమోజీని రిప్లైగా పెట్టింది. అయితే ఆ వ్యక్తి వెంటనే తన కామెంట్ ను డిలీట్ చేసాడు. అప్పటికే ఈ కామెంట్స్, జ్యోతిక జవాబులు నెట్టింట వైరల్ గా మారాయి.

సినిమాల విషయానికొస్తే, రీఎంట్రీ తర్వాత జ్యోతిక బాలీవుడ్ మీద ఫోకస్ పెట్టింది. అజయ్ దేవగన్, ఆర్. మాధవన్ లతో కలిసి 'షైతాన్' అనే హారర్ మూవీలో నటించింది. దాదాపు 23 ఏళ్ళ తర్వాత జ్యో చేసిన హిందీ చిత్రమిది. బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించింది. ఆ వెంటనే రాజ్ కుమార్ రావు 'శ్రీకాంత్' సినిమాలో కీలక పాత్ర పోషించి ప్రశంసలు అందుకుంది. ఇక ఆమె ప్రధాన పాత్రలో రూపొందిన 'డబ్బా కార్టెల్' మూవీ ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 28వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇందులో సీనియర్ నటి షబానా అజ్మీ, 'అర్జున్ రెడ్డి' హీరోయిన్ షాలిని పాండే ఇతర పాత్రల్లో నటించారు.

# గుడ్ బ్యాడ్ అగ్లీ టీజర్ ముహూర్తం ఫిక్స్

అజిత్ పట్టుదల చిత్రం బాక్సా ఫీస్ వద్ద బోల్తా కొట్టింది. అజిత్ పడిన కష్టం అంతా కూడా వృథా అయింది. పట్టుదల సినిమాకు మిక్స్ టాక్ వచ్చింది. ఇక కోలీవుడ్‌లోనూ చెప్పుకోదగ్గ కలెక్షన్స్ రాలేదు. ఇక అజిత్ ఇప్పుడు గుడ్ బ్యాడ్ అగ్లీ అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాడు. ఏప్రిల్ నెలలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో చిత్రయూనిట్ టీజర్ అప్డేట్ వచ్చింది. అజిత్ ప్రస్తుతం గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాడు. ఫిబ్రవరిలో అజిత్ పట్టుదల అంటూ ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. కానీ ఈ మూవీ అంతగా హిట్టు కాలేదు. ఆడియెన్స్ నుంచి మిశ్రమ స్పందన రావడంతో బాక్సా ఫీస్ వద్ద పెద్దగా వసూళ్లను రాబట్టలేదు. ఇక కోలీవుడ్‌లోనూ పట్టుదల మూవీకి అంతగా కలెక్షన్స్ రాలేదు. ఇక ఇప్పుడు అజిత్ ఇంకో మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతోన్నాడు. ఏప్రిల్ 10న అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ రాబోతోంది. ఏప్రిల్ 10న రాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ అప్డేట్ ఇచ్చారు. రేపు (ఫిబ్రవరి 28) సాయంత్రం టీజర్‌ను రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం 7 గంటల 3 నిమిషాలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్టుగా చిత్రయూనిట్ ప్రకటించింది. మరి ఈ టీజర్‌ను పట్టే సినిమా మీద అందరికీ ఓ అంచనా ఏర్పడుతుంది. ఇంత వరకు ఈ మూవీ నుంచి ఎలాంటి హింట్ రాలేదు. అసలు అజిత్‌ను అధిక్ రవిచంద్రన్ ఎలా చూపిస్తాడు? తనకు ఎంతో ఇష్టమైన హీరో అని చెబుతుంటాడు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,